



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 25 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 1 అక్టోబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-





# సీబీఐ చేతికి లడ్డూ ?

## చంద్రబాబుకు సుప్రీం మరో షాక్

*తిరుమల లడ్డూకు వాడిన నెయ్యి కల్తీపై సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఆయన మెడకు చుట్టుకునేలా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా లడ్డూ కల్తీ వ్యవహారంపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాకుండానే చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు, ఆ తర్వాత సిట్ దర్యాప్తుకు ఆదేశించడంపై సుప్రీంకోర్టు ఇవాళ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అంతే కాదు చంద్రబాబు ప్రభుత్వ సిట్ దర్యాప్తు కొనసాగింపుపైనా గురువారం కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతోంది.*

**అమరావతి/న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్**

తిరుమల లడ్డూ వ్యవహారంలో చంద్రబాబు చేసిన ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, బీజేపీ మాజీ ఎంపీ సుబ్రమణ్యస్వామి దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఇవాళ కీలక వ్యాఖ్యలు చేసింది. చంద్రబాబు ఈ వివాదంపై మీడియాకు ఎక్కడంతో పాటు నెయ్యి కల్తీ జరిగినట్లు సాక్ష్యాలు లేకపోవడంపైనా సీరియస్ అయింది. నెయ్యి శాంపిల్స్ పరీక్షలపై సెకండ్ ఒపీనియన్ తీసుకోకపోవడం, లడ్డూల్ని ముందే పరీక్ష లకు పంపకపోవ డంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తదు పరి విచారణ గురువా రానికి వాయిదా వేసింది. అదే సమయంలో ఓ ట్విస్ట్ కూడా ఇచ్చింది. లడ్డూ వివాదంలో సిట్ దర్యాప్తు కొనసాగింపుపైనా అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో దీనిపై సమీక్షకు సుప్రీంకోర్టు సిద్ధమైంది. ఈ మేరకు సిట్ దర్యాప్తు కొనసాగాలా లేక మరో దర్యాప్తు చేపట్టాలా అన్న అంశంపై సొలిసిటర్ జనరల్ అభిప్రాయం కోరింది. అక్టోబర్ 3న జరిగే విచారణలో సొలిసిటర్ జనరల్ తన అభిప్రాయం చెప్ప నున్నారు. దాని ఆధారంగా సుప్రీంకోర్టు.. కీలక నిర్ణయం తీసుకోబోతోంది. అంటే కేంద్రం

మిగతా 2లో..



# ఆయుష్మాన్ భవ !

**అన్ని రాష్ట్రాలకు అదిరిపోయే ఆదేశమిచ్చిన మోడీ ప్రభుత్వం!**

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**
భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆయుష్మాన్

మిగతా 2లో..

## తిరుమల లడ్డును అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి




4

# మహారాష్ట్ర మాతగా ఆవు




**ఎన్నికల వేళ షిండే సర్కార్ సంచలన నిర్ణయం...!**

**ముంబై :** అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న మహారాష్ట్రలో ఎలాగైనా

మిగతా 2లో..

# చాగంటికి కీలక పదవి!



**తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ పదవికి వినిపిస్తోంది**

**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రముఖ ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు గురించి తెలియనివారు లేరు. ఉదయాన్నే ఆయన ప్రవచనా

మిగతా 2లో..

# మరో సీఎంపై ఈడీ కన్ను !




**ఇప్పటికే ఇద్దరు జైలుకు, స్కామ్‌లో భార్య పేరు**

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్,

మిగతా 2లో..

## సీఎం రేవంత్‌పై కేటీఆర్

# తీవ్ర ఆరోపణలు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఓవైపు మూసీ నిర్వాసితులు.. మరోవైపు హైడ్రా కూల్చివేతల భయాందోళనల నేపథ్యంలో బాధితులు పలువురు బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయానికి రావటం.. తమ గోడును వినిపించుకోవటం లాంటి కార్యక్రమాలు చేస్తూ.. మరోవైపు ఆయా ప్రాంతాల్లో పార్టీ సీనియర్ నేతలు పర్యటిస్తూ.. కూల్చివేతలకు అవకాశం ఉందన్న ఆందోళనలు

మిగతా 2లో..

## ప్రశాంత్ కిశోర్ కొత్త రాజకీయ

# పార్టీ విశేషాలు



**ముంబై :**
ఆంధ్రప్రదేశ్ లో 2019 ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ ను ముఖ్యమంత్రిని చేయడంలో, వైసీపీ 151 స్థానాలతో తిరుగులేని విజయం సాధించడంలో ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని ఐప్యాక్ దే ప్రధాన పాత్ర అనే విషయం తెలిసిందే. ప్రశాంత్ కిశోర్ ఎన్నికల వ్యూహాలకు 2019లో వైసీపీ చరిత్రాత్మక విజయాన్ని సాధించింది. అయితే సొంత పార్టీ ఏర్పాటుతో ఆయన ఐప్యాక్ నుంచి వైదొలిగారు. దీంతో రిషిరాజ్ ఐప్యాక్ ను నడిపించాడు. ఆయన

మిగతా 2లో..

# పవన్ ఇమేజ్‌కు అసలుసిసలు పరీక్ష



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** కొన్నికాంబినేషన్లు అస్సలు సూట్ కావు. ఈ విషయాన్ని జనసేనాని పవన్ కల్యాణ్ మిస్ అయ్యారా? తన మాటకు.. తన చేష్టలకు ఊగిపోయే అభిమానులకు తాజాగా పెద్ద పరీక్షే పెట్టారు. మరి.. అందులోఆయన మాట ప్రభావం ఎంతన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఇప్పుడున్న కాలంలో ప్రతి అంశానికి ఒక కొలత ఉంటుంది. దానికి తగ్గట్లే స్పందన ఉంటుంది. ఒక క్రేజ్ ఉన్న హీరో నుంచి విడుదలయ్యే భారీ సినిమా కోసం తెల్లవారుజామున మూడు గంటలకు లేచి.. నాలుగు గంటలకు సినిమా చూసేందుకు.. చిన్నా.. పెద్దా

మిగతా 2లో..

## ముడా స్కామ్‌లో కర్ణాటక సీఎంకు

# మరో బిగ్ షాక్!



**బెంగళూరు :** మైసూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) స్కామ్ దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో కర్ణాటక ముఖ్య మంత్రి సిద్ధరామయ్యకు తాజాగా బిగ్ షాక్ తగిలింది. ఇందులో భాగంగా ఈ వ్యవహారంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ).. సీఎం సిద్ధరామయ్యపై మనీలాండ రింగ్ కింద కేసు నమోదు చేసింది! అవును... కర్ణాటక రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారిన ముడా కుంభకోణం

మిగతా 2లో..

## ఘనంగా ఆదిత్య తక్ష్ ఇంటర్నేషనల్

# స్కూల్ ప్రారంభం

**మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరీ చేతుల మీదుగా కార్యక్రమం**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్‌న్యూస్ :**
రాజమండ్రి రూరల్ మండలం శాటిలైట్ సిటీ పరిధిలో ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్, ఆదిత్య విద్యాసంస్థల

మిగతా 2లో..

## నాగబాబుకు

# పెద్ద పదవి !

**పవన్ ప్లాన్ ఇదే!**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
నాగబాబు జనసేన పార్టీలో ముఖ్య నేతగా ఉన్నారు. గతంలో ప్రముఖ సినీ నటుడు చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటు చేసినప్పుడు ఆయన వెనుక నాగబాబు క్రియాశీలక పాత్ర పోషించారు. అదేవిధంగా పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ఏర్పాటు చేశాక అందులోనూ తన తమ్ముడికి తన వంతు సహాయాన్ని నాగబాబు

మిగతా 2లో..

# నాలుగు నెలలలో టీడీపీ కూటమి వర్సెస్ వైసీపీ గ్రాఫ్ ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీలో వైసీపీ ఓటమి పాలు అయి నాలుగు నెలలు అయింది. వైసీపీ అయిదేళ్ల పాటు నిరాటంకంగా అధికారం చలాయించింది. జగన్ తనదైన శైలిలో పాలించారు. ఆయన సంక్షేమం పైన దృష్టి పెట్టి దానినే సర్వం అనుకున్నారు. ఇక జగన్ కోటరీ తోనే పాలన సాగించారు అన్న ప్రచారమూ సాగింది. ఇక ఆయన నమ్ముకున్న సంక్షేమమూ సోషల్ ఇంజనీరింగ్ అన్నీ కూడా ఘోర ఓటమినే అందించాయి. ఏపీ ప్రజలు వెరీ స్మార్ట్ అని మరోమారు విలక్షణ తీర్పుతో నిరూపణ అయింది. ఇదిలా ఉంటే ఏపీలో టీడీపీ కూటమి అద్భుతమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. నాలుగు నెలల పాలన పూర్తి అవుతోంది. ఒక విధంగా చెప్పాలి అంటే మొత్తం అరవై నెలల పాలనలో ఇది ఆరు శాతం కాలం అన్న మాట. పాలన ఎలా ఉంది అని చెప్పడానికి ఇది టూ ఎర్లీ అని కూడా చెప్పాలి. కానీ అదే సమయంలో ప్రజలలో నానాటికీ

మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## సీబీఐ చేతికి లడ్డూ ?

ఇచ్చే అభిప్రాయం ఆధారంగా సిట్ దర్యాప్తు లేదా సీబీఐ దర్యాప్తుపై సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకోనుంది. దీంతో ఓవైపు సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో కంగుతిన్న చంద్రబాబుకు ఇది మరో సమస్యగా మారనుంది.

**ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు మొట్టికాయలు : ప్రకాష్ రాజ్**

తాజాగా తిరుమల శ్రీవారి లడ్డూ వివాదంపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఏపీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేసింది. నెయ్యిని రిజెక్ట్ చేశారని మీ టీటీడీ ఈవో చెప్పారు కదా? నెయ్యి రిజెక్ట్ చేశాక ఇక వాడే పరిస్థితి ఉండదు కదా అని ప్రభుత్వం తరుపున లాయర్‌ను ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. మైసూర్ లేదంటే గజియాబాద్ ల్యాబ్‌ల నుంచి సెకండ్ ఒపీనియన్ ఎందుకు తీసుకోలేదని టీటీడీని ప్రశ్నించడం జరిగింది. ఎలాంటి పూర్తి ఆధారాలు లేకుండా లడ్డూలో వినియోగించే నెయ్యిలో కల్తీ జరిగినట్టు ప్రభుత్వం ప్రకటన చేయడంపై సుప్రీంకోర్టు మండి పడింది. అలాంటి ప్రకటనలు చేస్తూ కోట్ల మంది భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై నటుడు ప్రకాష్ రాజ్ స్పందించారు. తిరుమల లడ్డూ వివాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నటుడు ప్రకాష్ రాజ్ మధ్య తారస్థాయిలో మాటల యుద్ధం నడిచింది. ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. ముఖ్యంగా ప్రకాష్ రాజ్ పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేసుకుని విమర్శలు గుప్పించారు. సుప్రీంకోర్టు నేపథ్యంలో ప్రకాష్ రాజ్ మరోసారి ట్విట్టర్ ద్వారా స్పందించారు. 'దయచేసి దేవుడిని మీ రాజకీయాల్లోకి లాగకండి, హ్యాష్ ట్యాగ్ జస్ట్ ఆస్కింగ్' అంటూ తన ట్విట్టర్ ఖాతా వేదికగా పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.

**సుప్రీంకోర్టు మీ చెంప చెల్లుమనిపించింది : రోజా**

చంద్రబాబు వేసిన సిట్ పై రోజా అభిప్రాయం ఇదే ఈరోజు సుప్రీంకోర్టు కేసును తీసుకునే వరకు హడావిడిగా సిట్ వేసి విచారణ జరిపిస్తున్నారని ఉన్నత స్థాయి విచారణ జరిగితే తాను చెప్పిన అబద్ధం బయటపడుతుంది అన్న భయంతో చంద్రబాబు సిట్ వేశారని రోజా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక చంద్రబాబు వేసిన సిట్ అధికారులు చంద్రబాబు చేసిన ప్రకటనకే లోబడి వారు కూడా అబద్ధాలు మాట్లాడుతారని నిజాలు చెప్పరని మాజీ మంత్రి రోజా అభిప్రాయపడ్డారు. సీబీఐ విచారణ జరిగితే అన్నీ బయటకు వస్తాయన్న రోజా చంద్రబాబు వేసిన సిట్ సిట్ అండ్ స్టాండ్ కు తప్ప దేనికి పనికిరాదని అర్థమైందని ఆమె అన్నారు. అందుకే తాము మొదటి నుంచి సుప్రీంకోర్టులో విచారణ జరగాలని, సిబీఐ విచారణ జరగాలని డిమాండ్ చేశామని, అదే గనక జరిగితే చంద్రబాబు నాయుడు అండ్ కో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు చేసిన ప్రయత్నం బయటకు వస్తుందని, అందరికీ బుద్ధి చెప్పే అవకాశం దొరుకుతుందని రోజా అభిప్రాయపడ్డారు. సిబిఐకి అప్పగించి సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ చెయ్యాలన్న రోజా ఈరోజు విచారణ ప్రారంభమైంది కాబట్టి ఈ కేసు విచారణను సిబిఐకి అప్పగించి సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ జరిగితే ఖచ్చితంగా హిందువుల మనోభావాలను గౌరవించిన వాళ్ళమవుతామని, లేకపోతే చంద్రబాబు నాయుడు వేసిన ఈ నింద పవిత్రమైన లడ్డుని తినాలా వద్దా? దీంట్లో ఏం కలిసిందో ఏమో అన్న అనుమానాలను భక్తులకు కలిగిస్తుందని రోజా అన్నారు.

**సుప్రీం వ్యాఖ్యలు వారికి చెంపపెట్టు: వైఎస్ షర్మిల**

సీబీఐతో విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ తిరుమల లడ్డూ కల్తీ వివాదంపై కేంద్రం దర్యాప్తు చేయాలని, సీబీఐతో విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ముందునుంచే వాదిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఇవ్వాళ సుప్రీం ఇచ్చిన సూచన తో కాంగ్రెస్ పార్టీ డిమాండ్‌కి బలం చేకూరినట్లయ్యిందని షర్మిల అభిప్రాయపడ్డారు. సిట్ దర్యాప్తు రబ్బర్ స్టాంప్ తప్పా.. విచారణకు ఉపయోగం లేదని షర్మిల అభిప్రాయపడ్డారు. ఆందోళనలో ఉన్న కోట్లాది మంది భక్తులకు నిజానిజాలు తెలియాలి సీబీఐకి అప్పగిస్తేనే లడ్డూ కల్తీపై లోతైన దర్యాప్తు జరుగుతుందని వైఎస్ షర్మిల అభిప్రాయం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ కల్తీపై శ్రీవారి భక్తులు ఆందోళనలో ఉన్నారని,ఆందోళనలో ఉన్న కోట్లాది మంది భక్తులకు నిజానిజాలు వెల్లడవుతాయని ఆమె పేర్కొన్నారు . కల్తీ ఎలా జరిగింది ? ఎక్కడ జరిగింది ? పాల్పడ్డ దొంగలు ఎవరు ? అన్నది బయటకు రావాలన్నారు. తిరుమల లడ్డూ విషయంలో అనేక సందేహాలకు సమాధానం కావాలి అంతేకాదు తక్కువ ధరకు కాంట్రాక్టు ఇవ్వడం వెనుక కారణం ఏంటి ? NDDB రిపోర్ట్ ను ఎందుకు ఇంతకాలం దాచిపెట్టారు ? అనే విషయాలు కూడా బయటకు రావాలన్నారు. తిరుమల లడ్డూ వివాదంలో మత రాజకీయాలకు ఆజ్యం పోసింది ఎవరు ? ఇలాంటి ఎన్నో సందేహాలకు సమాధానం దొరకాల్సిన అవసరం ఉందన్నారు. నిందితులకు కఠిన శిక్ష పడాల్సిన అవసరం ఉందని వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు సూచనలు పరిగణనలోకి తీసుకోవాలి. దెబ్బతిన్న హిందువుల మనోభావాలు మీకు ముఖ్యం అనుకుంటే కూటమి సర్కార్ ఈ పని చెయ్యాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. మత రాజకీయాలు మీ అజెండా కాకపోతే లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

## ఆయుష్మాన్ భవ !

భారత్ యోజన పథకం కింద వైద్య చికిత్సల కోసం ఆర్థిక సహాయం అందించేందుకు భారత ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద లబ్ధిదారులకు సంవత్సరానికి 5 లక్షల రూపాయల వరకు ఉచిత ఆరోగ్య సేవలను అందిస్తారు. అయితే తప్పనిసరిగా ఆయుష్మాన్ కార్డును కలిగి ఉండాలి . వారికి గుడ్ న్యూస్ చెప్పిన మోడీ సర్కార్ ఈ కార్డు ఉన్నప్పుడు ఏదైనా ఆసుపత్రిలో ఉచిత చికిత్సను పొందేందుకు వీలు కల్పించబడుతుంది. అయితే భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఆయుష్మాన్ భారత్ పథకం నిరుపేదలకు ఆరోగ్య భీమాను అందిస్తున్న క్రమంలో తాజాగా 70 ఏళ్ళు, ఆపై వయసు పైబడిన వారందరికీ కూడా వర్తింపజేస్తూ భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడంతో పాటు దీనికి సంబంధించి మరో శుభవార్తను చెప్పింది. రాష్ట్రాలకు ఆదేశం ఆయుష్మాన్ భారత్ పథకానికి సంబంధించి ప్రయోజనాలను కల్పించడానికి సీనియర్ సిటిజన్లకు అవకాశం కల్పించిన కేంద్రంలోని మోడీ సర్కార్ అర్హుల పేర్లను నమోదుచేసే ప్రక్రియను ప్రారంభించాలని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ అదనపు కార్యదర్శి ఎల్ ఎస్ చాంగ్సన్ లేఖ రాశారు. ఈ పథకంలో సీనియర్ సిటిజన్లు నమోదుకు ఆయుష్మాన్ మొబైల్ యాప్ లోను, వెబ్సైట్లోనూ ప్రత్యేకవిభాగం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## మహారాష్ట్ర మాతగా ఆవు

అధికారం నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ మరో కీలక నిర్ణయం తీసుకుంది. హిందువుల పవిత్ర జంతువైన ఆవును రాజ్యమాతగా నిర్ణయిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. నానాటికీ దేశీయ ఆవులు తగ్గిపోతుండటం, ఇతర కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఏక్ నాథ్ షిండే నేతృత్వంలోని మహారాష్ట్ర ప్రభుత్వం భారతీయ సంప్రదాయంలో గోవులు ఒక ముఖ్యమైన భాగమని, ప్రాచీన కాలం నుండి ఆధ్యాత్మిక, శాస్త్రీయ, సైనిక ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని ఇవాళ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో పాటు దేశీయ ఆవుల సంఖ్య తగ్గిపోతుండంపై ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. వ్యవసాయంలో ఆవు పేడను వాడకం అవసరాన్ని కూడా గుర్తుచేసింది. మనుషులు తినే ఆహారంలో పోషకాలు కూడా దీంతో పెరుగుతాయని తెలిపింది. "" ఆవు, దాని ఉత్పత్తులకు సంబంధించిన సామాజిక-ఆర్థిక అంశాలతో పాటు మతపరమైన, సాంస్కృతిక ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని దేశీయ ఆవులను పెంచడానికి పశు వుల పెంపకం దారులను ప్రోత్సహిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మన దేశంలో ఆవుకు తల్లి హోదా ఇచ్చారని, హిందువులకు ఇది పూజ్యనీయమైనదని తెలిపింది. అంతే కాకుండా ఆవు పాలు, మూత్రం, పేడను పవిత్రంగా భావించి సమృద్ధిగా ఉపయోగిస్తారని వెల్లడించింది. ఆవు పాలు మానవ శరీరానికి చాలా మేలు చేస్తాయని, అలాగే ఆవు మూత్రం అనేక వ్యాధులను నయం చేస్తుందని ఉత్తర్వుల్లో తెలిపింది.

## చాగంటికి కీలక పదవి!

లను లక్షల సంఖ్యలో వింటుంటారు. తాజాగా ఆయన పేరు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ పదవికి వినిపిస్తోంది. ఈ మేరకు మీడియాలో వార్తలు వస్తున్నాయి. వాస్తవానికి వైసీపీ ప్రభుత్వ హయాంలో వైవీ సుబ్బారెడ్డి టీటీడీ ఛైర్మన్ గా ఉన్నప్పుడు చాగంటి కోటేశ్వరరావు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ధర్మ ప్రచార పరిషత్ సలహాదారుగా నియమితులైన సంగతి తెలిసిందే. నాడు చాగంటి కుటుంబ సమేతంగా తాడేపల్లిలో సీఎం క్యాంప్ ఆఫీసుకు వెళ్లి అప్పటి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు కూడా తెలిపారు. అయితే.. ధర్మప్రచార పరిషత్ సలహాదారుగా నియమితులైన నెల రోజులకే చాగంటి ఆ పదవి నుంచి తప్పుకున్నారు. ఇందుకు ఆయన ఏ కారణాలను వెల్లడించలేదు. టీటీడీకి సలహాలు ఇవ్వడానికి పదవులు అవసరం లేదని అప్పట్లో ఆయన ప్రకటించారు. తిరుమల వేంకటేశ్వరుడే తన ఊపిరని, ఆయన సేవ చేసుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని వెల్లడించారు. ఇందుకు పదవులు ఏమీ అక్కర్లేదని చెప్పారు. టీటీడీకి తన అవసరం ఎప్పుడొచ్చినా పరుగెత్తుకుంటూ వెళ్లి ముందుంటానని చెప్పి సలహాదారు పదవిని చాగంటి తిరస్కరించారు. టీటీడీకి తన సలహాలు అవసరమైతే పదవి లేకపోయినా తప్పకుండా ఇస్తాను అని చాగంటి తెలిపారు. కాగా చాగంటి సలహాదారు పదవిని తిరస్కరించడం వెనుక రెండు కారణాలు ఉన్నాయని అప్పట్లో గాసిప్స్ వినిపించాయి. నాడు ఏపీ హైకోర్టు ప్రభుత్వ సలహాదారులపై సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సలహాదారుల నియామకం, అర్హతలు, వారికి చట్టబద్ధత, జీతాలు ఇలా అనేక అంశాలపై ఏపీ హైకోర్టు ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించింది. అంతేకాకుండా సలహాదారుల ద్వారా ప్రభుత్వ సున్నిత సమాచారం కూడా బయటకు వెళ్లే ప్రమాదం ఉందంటూ వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా సలహాదారుల రాజ్యాంగబద్ధతను తేలుస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ సలహాదారుల వ్యవహారంపై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో చాగంటి తన సలహాదారు పదవికి రాజీనామా చేశారని టాక్ నడిచింది. ఈ క్రమంలో ప్రస్తుతం లడ్డూ తయారీలో జంతువుల కొవ్వులు కలిశాయనే ఆరోపణలు దేశవ్యాప్తంగా ప్రకంపనలు రేపుతున్న వేళ చాగంటి కోటేశ్వరరావును టీటీడీ ఛైర్మన్ గా నియమించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని టాక్ నడుస్తోంది. రాజకీయ నేతలను టీటీడీ ఛైర్మన్ గా నియమిస్తే ఇంకా వివాదాలు రేగడం తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని కూటమి ప్రభుత్వం భావిస్తున్నట్టు చెబుతున్నారు.

## మరో సీఎంపై ఈడీ కన్ను !

మరో ఇద్దరు ఎంపీలను ఇదే ఏడాదిలో ఈడీ అధికారులు అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. మనీలాండరింగ్ కేసుల్లో ఇద్దరు సీఎంలు అరెస్టు కావడం కలకలం రేపింది. ఇదే ఏడాదిలోనే ఈడీ అధికారులు ఈ సంచలన కేసులు నమోదు చేశారు. ఇద్దరు సిట్టింగ్ సీఎంలపైన కేసులు నమోదు చేసిన ఈడీ అధికారులు వారిని అరెస్టు చేసి జైలుకు పంపించడంతో ప్రతిపక్షాలు కేంద్రంలోని ఎన్ డీఏ ప్రభుత్వం పైన, బీజేపీ నాయకులపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఇప్పుడు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా ఈడీ అధికారులు కేసులు నమోదు చేస్తారనే ఆందోళనలో ఉన్నారని సమాచారం. కర్ణాటక లోకాయుక్తలో నమోదైన కేసులను పరిశీలించి వివరాలు తెలుసుకొని సీఎం సిద్ధరామయ్య పై ఈడీ అధికారులు కేసు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నారని సమాచారం. ముడా స్కామ్ కు సంబంధించి సీఎం సిద్దరామయ్య, ఆయన భార్య పార్వతి, సీఎం బావ మల్లికార్జున స్వామి, సిద్ధరామయ్య బావకు భూమి విక్రయించిన ఆ భూమి మాజీ యజమాని దేవరాజ్ పైన ఇప్పటికే అధికారులు కేసులు నమోదు చేశారు. తన సొంత నియోజక వర్గం కుప్పంలో జరిగిన అక్రమాలపై విచారణ చేస్తున్న అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారని తెలిసింది. కుప్పం గ్రామీణ అభివృద్ధీకరణ (రెస్కో) అక్రమాలపై నమోదైన కేసులు అధికారులు తూతూ మంత్రంగా దర్యాప్తు చేస్తుండడంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది. సీఎం సిద్ధరామయ్య పై విచారణ చేయడానికి లోకాయుక్త పోలీసులకు అనుమతి ఇస్తూ కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్ ఇటీవల ఆదేశాలు జారీ చేశారు.

## తీవ్ర ఆరోపణలు

వ్యక్తమవుతున్న ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధితులకు భరోసా ఇస్తున్నారు. ఇటీవల కాలంలో మాంచి జోరు మీదకు వచ్చిన బీఆర్ఎస్ కు తగ్గట్లే.. ఆ పార్టీ ముఖ్యనేత కేటీఆర్ తన వరుస ట్వీట్లతో రేవంత్ సర్కారును చీల్చి చెండాతున్నారు. రోజుకు నాలుగైదు ట్వీట్లకు తక్కువ చేయని ఆయన తీరును ముఖ్యమంత్రి రేవంత్.. ట్విట్టర్ టిల్లు అంటూ ఎక్కెసం చేయటం తెలిసిందే. అయినప్పటికీ ఇసుమంత కూడా తగ్గకుండా ట్వీట్లతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు.తాజాగా మూసీ సుందరీకరణతో పాటు.. మూసీని ప్రక్షాళన చేసే భారీ ప్రాజెక్టును రేవంత్ సర్కారు చేపట్టటం తెలిసిందే. దీనిపై పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తున్నారు కేటీఆర్. మూసీ ప్రక్షాళన కోసం చేపట్టిన ప్రాజెక్టు రూ.లక్ష కోట్లకు పైనే అంటూ సీఎం రేవంత్ పదే పదే చెబుతున్న సంగతి తెలిసిందే. అయితే.. ఈ కారణంగావేలాది మంది జీవితాలు రోడ్డు మీద పడుతున్నట్లుగా కేటీఆర్ ఆరోపిస్తున్నారు. తాజాగా ఆయన ట్వీట్ చూస్తే.. సీఎం మీద నిప్పులు చెరిగారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.150 లక్షల కోట్ల ధన దాహానికి ఒకటా రెండా హైదరాబాద్ నగరంలోని లక్షల మంది జీవితాలు చెల్లాచెదురవుతున్నాయని.. నగరం రోదిస్తోందని పేర్కొన్నారు. కూల్చివేతలతో ప్రజల గుండెలు పగిలిపోతున్నట్లుగా ఫైర్ అయ్యారు. వారి ఇళ్లు చెదిరిపోతున్నాయి. ఆడబిడ్డల ఆవేదనలు, ఇంటి పెద్దల శాపనార్థాలతో నగరం రోదిస్తోంది.

## పార్టీ విశేషాలు

ఆధ్వర్యంలోనే వైసీపీ ఐప్యాక్ సేవలను పొందింది. 2019లో తనకు ఘనవిజయాన్ని కట్టబెట్టేలా చేయడంతో అధికారంలోకి వచ్చాక కూడా వైఎస్ జగన్ ఐప్యాక్ ను కొనసాగించారు. అంతేకాకుండా 2024 ఎన్నికలకు కూడా ఐప్యాక్ సేవలనే పొందారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలవుతుందని.. ఫలితాలను ముందుగానే ప్రశాంత్ కిశోర్ కుండబద్దలు కొట్టారు. కేవలం సంక్షేమ పథకాల వల్లే ఓట్లు రావని.. ప్రజలు సంక్షేమంతో కూడిన అభివృద్ధిని కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. ప్రశాంత్ కిశోర్ మాటలను ఎన్నికల ముందు వైసీపీ నేతలు ఖండించారు. ఆయనపై పోటీలు పడి తీవ్ర విమర్శలు చేశారు. పీకే ఔట్ డేటెడ్ అని, ఆయన వల్ల ఎవరికీ ఎలాంటి ప్రయోజనం లేదని, తాము రిషి ఆధ్వర్యంలో ఐప్యాక్ తో నడుస్తున్నామని చెప్పారు. అయితే.. ప్రశాంత్ కిశోర్ చెప్పినట్టే ఎన్నికల ఫలితాలు వచ్చాయి. వైసీపీ దారుణమైన ఓటమిని మూటగట్టుకుంది. కాగా అక్టోబరు 2న కొత్త రాజకీయ పార్టీ పేరు, నాయకత్వం సహా ఇతర వివరాలను ప్రకటిస్తామని ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ తెలిపారు. పార్టీ నాయకత్వం మాత్రం తన చేతుల్లో ఉండదని స్పష్టత నిచ్చారు. ప్రజలే నాయకత్వ బాధ్యతలను చేపట్టాలని పిలుపునిచ్చారు. రెండేళ్ల క్రితం తాను చేపట్టిన 'జన్ సురాజ్' యాత్రనే రాజకీయ పార్టీగా మలచనున్నట్లు ఇటీవల ఆయన వెల్లడించారు.

## పవన్ ఇమేజ్‌కు అసలుసిసలు పరీక్ష

అన్న తేడా లేకుండా థియేటర్ వైపు పరుగులు తీస్తారు. అదే అభిమానులు ఫలానా పండుగ రోజున తెల్లవారుజామున మూడుగంటలకు లేచి.. చన్నీళ్లతో స్నానం చేసి.. కాళ్లకు చెప్పులు లేకుండా గుడికి వెళ్లి.. ప్రదక్షిణాలు చేయాలని చెబితే.. ఎంత మంది రియాక్టు అవుతారు? అన్న ప్రశ్నకు సమాధానం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందరికి తెలిసిందే. ఇప్పుడు పవన్ అలాంటి పనే చేశారు. తాను నమ్మిన విషయాల్ని తాను మాత్రమే కాదు..లక్షలాది మంది చేయాలన్న మాట ఎంతవరకు పని చేస్తుందన్నది ప్రశ్న. తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో జరిగిన అపచారంపై ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టిన పవన్.. ఇప్పుడు ఏకంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులంతా పదకొండు రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టాలని పిలుపునివ్వటం ఆసక్తికరంగా మారింది. తాజా ఎపిసోడ్ తో ఆయన మాటకు ఉండే ప్రభావం ఎంతన్న విషయం అందరికి అర్థమవుతుందని చెబుతున్నారు. మిగిలిన అంశాలకు హిందువలకు.. వారి దేవుడి గురించి.. నమ్మకాల నుంచి.. ధర్మం గురించి చెబితే దాన్ని ఎంత సీరియస్ గా తీసుకుంటారన్న విషయంపై పవన్ కల్యాణ్ కు అవగాహన లేనట్లుంది. తన తాజా పిలుపుతో తనకు తానే ఒక పెద్ద పరీక్షలోకి వెళ్లిపోయారు. హిందువులంతా దీక్షకు నడుం బిగించాలని పిలుపునిచ్చిన తర్వాత.. ఆ మాటకు పెద్దగా స్పందన లేకపోతే జరిగే నష్టం పవన్ కల్యాణ్ కా? లేదంటే సనాతన ధర్మానికా? అన్నది చూస్తే.. ఎవరికి తోచిన విదంగా వారు అన్వయించుకుంటారని మాత్రం చెప్పొచ్చు.

## మరో బిగ్ షాక్!

కేసులో ఇప్పుడు ఈడీ ఎంట్రీ ఇచ్చింది. ఈ కేసులో విచారణ జరిపిన లోకాయుక్త పోలీసులు పొందుపరిచిన ఎఫ్.ఐ.ఆర్. ఆధారంగా సెంట్రల్ ఏజెన్సీ సిద్ధరామయ్యతో పాటు మరికొందరిపై ఎన్ ఫోర్స్ మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్) ద్వారా కేసు నమోదు చేసింది! తద్వారా నిందితులను విచారణకు పిలిచేందుకు, విచారణ సమయంలో వారి ఆస్తులకు కూడా అటాచ్ చేసేందుకు ఈడీకి అధికారం దక్కినట్లయ్యిందని అంటున్నారు. దీంతో ఇప్పుడు ఈ విషయం మరింత చర్చనీయాంశంగా మారింది. కాగా... ముడా స్థలాల కేటాయింపుల విషయంలో సీఎం సిద్ధరామయ్య కుటుంబం లబ్ధి పొందిందని ఆరోపణలు వినిపించిన సంగతి తెలిసిందే. దీనికోసం సీఎం తన అధికారన్ని దుర్వినియోగం చేశారని సామాజిక కార్యకర్త టీజే అబ్రహాం.. కర్ణాటక గవర్నర్ కు ఫిర్యాదు చేశారు. అబ్రహాంతో పాటు మరికొంతమంది ఫిర్యాదు చేశారు. దీంతో... ముడా స్థలాల విషయంలో ముఖ్యమంత్రిని విచారించాలని ఆగస్టు 16న గవర్నర్ ఆదేశించారు. అయితే... గవర్నర్ ఆదేశాలను రద్దు చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. ఈ తీర్మానాన్ని గవర్నర్ తోసిపుచ్చారు. దీంతో... వ్యవహారం కోర్టుకి చేరుకుంది. కోర్టులో సీఎం సిద్ధరామయ్యకు చుక్కెదురైంది. ఈ సమయంలో లోకాయుక్త అధికారి ఆధ్వర్యంలో దర్యాప్తునకు న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ కేసులో ఈడీ ఎంట్రీ ఇచ్చింది. ఈ మేరకు మనీలాండరింగ్ అంశంపై ఈడీ కూడా కేసు నమోదుచేసింది. దీంతో... సిద్ధరామయ్య ఫ్యూచర్ పై తీవ్ర చర్చ మొదలైంది!

## నాగబాబుకు పెద్ద పదవి !

అందిస్తున్నారు. ఇటీవల పార్లమెంటు ఎన్నికల్లో అనకాపల్లి నుంచి జనసేన తరపున నాగబాబు పోటీ చేస్తారని వార్తలు వినిపించాయి. అయితే చివరకు బీజేపీతో పొత్తు కుదరడంతో ఆ సీటును ఆ పార్టీ అభ్యర్థి సీఎం రమేశ్ కు ఇవ్వాల్సి వచ్చింది. దీంతో నాగబాబుకు సీటు లేకుండా పోయింది. కాగా 2019లో నాగబాబు పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నుంచి లోక్ సభకు పోటీ చేసి ఓడిపోయారు. ఈ నేపథ్యంలో కూటమి కోసం తన సీటును వదులుకోవడంతోపాటు జనసేన పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న నాగబాబుకు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మంచి గిఫ్ట్ ఇవ్వబోతున్నారని టాక్ నడుస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు మూడు సీట్లు ఖాళీ అయ్యాయి. వైసీపీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య తమ పదవులకు రాజీనామాలు చేశారు. వీటిని రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖడ్ ఆమోదించారు. ఈ నేపథ్యంలో ఈ మూడు పదవులను భర్తీ చేయాల్సి ఉంది. రాజ్యసభ సభ్యులను ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారు. ఎమ్మెల్యేల బలం రీత్యా ప్రస్తుతం అధికార టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికే ఈ మూడు రాజ్యసభ స్థానాలు దక్కనున్నాయి. ఇందులో ఒకటి నాగబాబుకు ఇస్తారని టాక్ నడుస్తోంది. నాగబాబుకు కేవలం రాజ్యసభ సీటు మాత్రమే కాకుండా కేంద్ర మంత్రివర్గంలో కేబినెట్ మంత్రిగానూ చోటు కల్పిస్తారని చెబుతున్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఎన్డీయేకు మద్దతు ఇస్తూ కేబినెట్ లో చేరని ఏకైక పార్టీ జనసేనే కావడం గమనార్హం. చివరకు జనసేనలాగే రెండు ఎంపీ స్థానాలు గెలుచుకున్న జేడీఎస్, ఒకే ఒక్క ఎంపీ స్థానం గెలుచుకున్న హిందూస్థానీ అవామ్ మోర్చాల నుంచి కూడా కేంద్ర కేబినెట్ మంత్రులున్నారు. ఈ క్రమంలో ఆంధ్రాలో టీడీపీ, బీజేపీ పొత్తు కుదరడానికి, కూటమి గెలుపుకు ప్రధాన కారణమైన జనసేనాని పవన్ కళ్యాణ్ మాత్రం కేంద్ర కేబినెట్ లో తన ఎంపీలకు మంత్రి పదవులు తీసుకోలేదు. జనసేనకు ఇద్దరు ఎంపీలు బాలశౌరి (మచిలీపట్నం), తంగెళ్ల ఉదయ్ (కాకినాడ) ఉన్నారు. అయినప్పటికీ కేంద్ర కేబినెట్ లో చేరలేదు. నాగబాబు కోసమే కేంద్ర మంత్రివర్గంలో జనసేన చేరలేదని తెలుస్తోంది. ఆయనను రాజ్యసభకు పంపి.. కేంద్ర కేబినెట్ మంత్రిగా తీసుకుంటారని టాక్ నడుస్తోంది. ఏపీ నుంచి ఖాళీ కానున్న మూడు రాజ్యసభ స్థానాల్లో ఒకటి నాగబాబుకు కేటాయిస్తే మిగిలిన రెండు స్థానాల కోసం ఇటీవల ఎన్నికల్లో సీట్లు కోల్పోయిన టీడీపీ నేతలు దేవినేని ఉమా, యనమల రామకృష్ణుడు, అశోక్ గజపతిరాజు పేర్లు వినిపిస్తున్నాయి.

## నాలుగు నెలలలో..

పెరుగుతున్న ఆశలు ఆకాంక్షలు అన్నీ చూసుకున్నపుడు వారు ఈ నాలుగు నెలల పాలనలో సంతృప్తిగా ఉన్నారా అంటే మధ్యతరగతి ఎగువ తరగతి హ్యాపీస్ అని సర్వేలు చెబుతున్నాయి. అదే సమయంలో దిగువ తరగతిలో మాత్రం అసంతృప్తి కొంత ఉందని అంటున్నారు. దానికి కారణం సంక్షేమ పథకాల అమలులో ఇంకా క్లారిటీ లేకపోవడమే. వైసీపీ కంటే రెట్టింపు సంక్షేమం అని చెప్పుకుని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నాలుగు నెలల పాలనలో ఆ దిశగా అడుగులు ముందుకు వేయలేకపోయింది అన్న చర్చ ఉంది. ఇంకో వైపు చూస్తే కనుక సూపర్ సిక్స్ హామీలలో సామాజిక పెన్షన్ అన్నది ఒక్కటి మాత్రమే అమలు అయింది. మిగిలినవి అన్నీ అలాగే ఉన్నాయి. దాంతో పాటు ప్రభుత్వం పనితీరు మీద కూడా చర్చ అయితే సాగుతోంది. అయితే ప్రభుత్వం చెప్పుతున్న దానిని ప్రజలు నమ్ముతునే పరిస్థితి ఇంకా ఉంది. అప్పులు చేసి గత ప్రభుత్వం గద్దె దిగిపోయింది కాబట్టి కొత్త ప్రభుత్వం తంటాలు పడుతోందని అన్నీ సర్దుకుని ఏదో నాటికి తమకు అన్ని పథకాలు ఇస్తుంది అన్న ఆశ అయితే ప్రజలలో ఉంది అని అంటున్నారు. ఇక వైసీపీ విపక్షంలో ఉంది. మరి విపక్ష వైసీపీకి జనంలో ఏ మేరకు గ్రాఫ్ పెరిగింది అన్నది చూస్తే కనుక ఏమీ లేదు అనే అంటున్నారు. టీడీపీ కూటమి మీద అసంతృప్తి ఉన్నా కూడా అది వైసీపీ మీదకు సంతృప్తిగా టర్న్ అయితే కావడం లేదు. దానికి కారణాలు అనేకం. వైసీపీ అయిదేళ్ళ పాలన జనాలు చూసేసి ఉన్నారు. ఆ అనుభవాలు ఇంకా పచ్చిగానే ఉన్నాయి. దాంతో వైసీపీని ఓడించి పంపిన తమ తీర్పుని వారు ఇప్పటికే సమర్ధించుకుంటూనే ఉన్నారు అని అంటున్నారు. ఇక వైసీపీ అధినాయకత్వం వైపు నుంచి కూడా చూస్తే ఈ నాలుగు నెలలలో ప్రతిపక్షంగా పెద్దగా పెర్ఫార్మ్ చేసింది లేదు అని కూడా అంటున్నారు. దాంతో వైసీపీ ఓటని పాలు అయిన తరువాత జనాలలో పెద్దగా కనిపించడం లేదని కూడా అంటున్నారు. ఈ రకమైన ప్రజాభిప్రాయం అయితే జనంలో ఉంది అని సర్వేలు చెబుతున్నాయి. అయితే కూటమి ప్రభుత్వం ప్రజల మద్దతుని పూర్తి స్థాయిలో పొందేందుకు ఇంకా సుదీర్ఘమైన సమయం ఉంది. హామీలు కూటమి పెద్దలు ఇచ్చారు. వాటిని నెరవేర్చడానికి టైం బాండ్ అంటూ లేదు కదా అన్నది కూడా ఉంది.అన్నీ సర్దుకుని చివరి రెండు ఏళ్ళలో అమలు చేసినా ప్రజల మద్దతు కూడగట్టుకోవచ్చు అన్న చర్చ ఉంది. ఇక వైసీపీ విషయం తీసుకుంటే అధికార పార్టీకి కొంత టైం ఇచ్చిన తరువాత పూర్తి స్థాయిలో రంగంలోకి దిగాలని చూస్తోంది అని అంటున్నారు. అలా కూటమి పట్ల వచ్చిన వ్యతిరేకత ఏమైనా ఉంటే దానిని సొమ్ము చేసుకునే పనిలో వైసీపీ రానున్న కాలంలో ఉండవచ్చు. ఏది ఏమైనా జస్ట్ నాలుగు నెలలు మాత్రమే ఇప్పటికి అయ్యాయి. ఇంకా చాలా ఉంది. దాంతో ఏపీలో ఇది ఒక ప్రాథమికమైన ఒపీనియన్ గానే చూడాలని అంటున్నారు. రాజకీయం అంటే నిరంతరం పారే నది లాంటిది ఎపుడూ ఒకేలా ఉండదు సో రేపటి రోజున జనం ఏమి అనుకుంటున్నారు అనే కంటే ఎన్నికల వేళకు వారి అసలైన ఒపీనియన్ అన్నదే ముఖ్యమని కూడా విశ్లేషణలు ఉన్నాయి.'

## స్కూల్ ప్రారంభం

ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి నెలకొల్పిన ఆదిత్య తక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్"ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్,రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, స్కూల్ ఎడ్యుకేషన్ ఆర్జేడీ జి నాగమణి ఆయా విభాగాలను ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ఆదిత్య విద్యాసంస్థలను శేషారెడ్డి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తూ, ఇప్పుడు ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుచేయడం అభినందనీయ మన్నారు. విద్యార్థులను మల్టీ టాలెంటెడ్ స్టూడెంట్స్ గా టీచిందిద్దే ప్రయత్నానికి అనువుగా స్కూలును తీర్చిదిద్దడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఉత్తమ పౌరులను తయారుచేస్తూ, అభివృద్ధి పథంలో సాగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం సీబీఎస్ఈ సిలబస్ తో డే స్కాలర్స్ తో ప్రారంభించిన ఈ స్కూల్ ను దశలవారీగా ప్లస్ 2వరకు విస్తరిస్తారు. విద్యార్థుల్లో గల సృజనాత్మకతను వెలికితీసి క్రీడా, సాంస్కృతిక రంగాల్లో సైతం రాణించేలా తర్ఫీదు ఇచ్చి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం కోసం ప్రణాళిక సిద్ధం చేసినట్లు ప్రిన్సిపల్ వివరించారు. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి,వాసిరెడ్డి రాంబాబు, చెరుకూరి రామారావు, మార్ని వాసుదేవ్, పసుపులేటి కృష్ణ, బొప్పన నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## అసందర్భ వ్యాఖ్యలు

బాలివుడ్ నటి, భారతీయ జనతాపార్టీ పార్లమెంట్ సభ్యురాలు కంగనా రనౌత్ ఇతరులమీద చేస్తున్న విమర్శల ప్రభావం ఏపాటిదో తెలియదు కానీ, తన దూకుడు వ్యాఖ్యలతో పార్టీకి మాత్రం నష్టం చేస్తున్నారు. రద్దయిన సాగుచట్టాలను తిరిగి తీసుకురావాలంటూ ఆమె చేసిన కొన్ని వరుస వ్యాఖ్యలమీద గురువారం హర్యానా బీజేపీ ప్రతినిధి విరుచుకుపడిన తీరు చూసినప్పుడు, ఈ హిమాచల్ ప్రదేశ్ మండీ ఎంపీ వ్యాఖ్యలతో హర్యానా రైతులకు బాగా మండిందని స్పష్టంగా అర్థమవుతుంది. హర్యానాని కాంగ్రెస్ వశం చేసుకోవడానికి మీరొక్కరు చాలు అని పార్టీ అభిమాన నెటిజన్లు ఆమెను వెంటాడుతున్నారు. పదిరోజుల్లో హర్యానాలో ఎన్నికలు ఉండగా ఆమె ఈ వ్యాఖ్యలతో ఏడాదిపాటు సాగిన సాగుచట్టాలవ్యతిరేక ఉద్యమాన్ని రైతులకు మళ్ళీ గుర్తుచేశారు. ఆ కాలంలో బీజేపీ పెద్దలంతా తమపట్ల ఎంత అమానుషంగా వ్యవహరించారో, ఎంతగా చులకనచేశారో రైతులకు గుర్తుకొచ్చి ఉంటుంది. మూడు వ్యవసాయచట్టాల విషయంలో పాలకుల అలనాటి కాఠిన్యానికి కంగన ఓ బలమైన ప్రతీక కనుక బీజేపీ ఇంతగా భయపడటం సహజం. గతంలో బీజేపీ అధినాయకులు సదరు చట్టాలపై వెలిబుచ్చిన అభిప్రాయాలకు, ఇప్పుడు ఆమె చేసిన వ్యాఖ్యలు భిన్నమైనవేమీ కావు. ఆర్థికంగా బలంగా ఉన్న కొన్ని రాష్ట్రాలకు చెందిన కొద్దిమంది రైతులు మాత్రమే ఈ మూడుచట్టాలను వ్యతి రేకిస్తు న్నారని, దేశవ్యాప్త రైతుల ప్రయోజనాలను రైతుల ముసుగులో ఉన్న కొన్ని దుష్ట శక్తులు బలిపెడుతున్నాయని వారు అప్పట్లో వాదించారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## దివ్యాంగుల వద్దకు స్వయంగా వెళ్లి అర్జీల స్వీకరణ

### జాయింట్ కలెక్టర్ టి నిషాంతి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగుల అర్జీలను ప్రజా ఫిర్యాదుల పరిష్కా ర వేదికలో స్వయంగా వారి వద్దకే వెళ్లి స్వీకరిం చిన- జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నలుమూలల నుండి ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి విచ్చేసే విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగుల ఇబ్బందులు ఇక్కట్లు, స్టేజి వద్దకు చేరుకోలేని పరిస్థితులను పరిగణనలోనికి తీసుకొని మానవీయ కోణంలో స్పందించి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి ప్రత్యేక చొరవ తీసుకుని స్వయంగా వారి వద్దకే వెళ్లి మర్యాద పూర్వ కంగా దివ్యాంగులను ఆప్యాయతతో పలకరించి వారి యొక్క సమస్యలను సావధానంగా వింటూ వారి సమస్యలను నిబంధనల మేరకు సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించేలా భరోసాను నింపడం ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగ వ్యాధిగ్రస్థుల ఆరోగ్యం, విద్య కొరకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, వారు అన్ని రంగాల్లో రాణించాలని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ దివ్యాంగులు ఆర్థికంగా ఎదిగేందుకు వివిధ పథకాల ద్వారా దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ కార్తీక్ రెడ్డి, ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్.ఇ సిహెచ్ ఎన్ వి కృష్ణారెడ్డి, డి ఎస్ ఓ. ఎ.పాపారావు, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, ఎల్ డి ఎం కేశవ వర్మ, జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దుర్గారావు దొర, డిఐపిఆర్ఓ కె.లక్ష్మీ నారాయణ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీ కే పీ ప్రసాద్ , వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ దారులు సంతృప్తే ప్రధాన లక్ష్యం

### జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
అమలాపురం సెప్టెంబర్ 30, అర్జీదారుల సంతృప్తే ప్రధాన లక్ష్యంగా పూర్తి సమాచారం ఇస్తూ అర్జీలపై సమగ్రమైన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లాస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం గోదావరి భవన్ నందు నిర్వ హించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వివిధ వ్యక్తిగత, సామాజిక సమస్యలకు పరిష్కారం కోరుతూ మొత్తం 230 అర్జీలు ప్రజల నుండి అందాయి. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, డి ఆర్ డి ఏ పి డి డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని ఎం ఝాన్సీరాణి, జిల్లా నీటి యాజమన్య సంస్థ పిడి ఎస్ మధుసూదన్ ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు హాజ రౌతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమంలో అంతర శాఖల ఉమ్మడి అంశాలను పరస్పరం చర్చించి సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అర్జీనీ తప్పనిసరిగా నిర్ధేశించిన గడువు లోపున పరిష్కరించాలని, జిల్లా అధికారులు తమ లాగిన్ కు వచ్చిన అర్జీలను పరి ష్కరిస్తూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. రీ ఓపెన్ చేసిన అర్జీలపై ప్రత్యేక పరిశీలన నిర్వహించి పరిష్కార శైలిని తనిఖీ చేస్తామని, మొక్కుబడి పరిష్కారాలను ఆమోదించేదిలేదని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలకు లోబడి ఉన్న ప్రతి అర్జీకి పరిష్కార మార్గాలు పూర్తిస్థాయిలో చూపాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఆయన సూచించారు. మండల స్థాయిలో మండల అర్జీలకు డివిజన్ స్థాయిలో డివిజన్ అర్జీలకు జిల్లా స్థాయిలో జిల్లా అర్జీలకు నిర్దేశిత గడువు లోగా పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు.

## అట్రాసిటీ చట్టాల అవగాహన సదస్సుపై అధికారుల వివక్షత కొట్టొచ్చినట్లు కనబడుతుంది



**రాజోలు విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ప్రతీనెలాఖరున గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై మండల స్థాయి అధికారులు అవగాహన కల్పించాల్సిన సదస్సులపై వివక్షత కొట్టొ చ్చినట్లు కనబ డుతుందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు మండలం సోంపల్లి గ్రామంలో సర్పంచ్ కట్టా శ్రీనివాస్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ అవగాహన సదస్సుకు రాజోలు తాసీల్దార్ కార్యాలయం నుండి సినీయర్ అసిస్టెంట్ సిహెచ్ కుమారి దేవి హాజరు కావడం, తాసీల్ధార్ హాజరుకాకపోవడం అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈస మావేశానికి హాజరై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించాల్సిన రాజోలు పోలీస్ వారు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ హాజరుకాకపోవడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో నిమ్మగడ్డ బాలాజీ,ఈవోపీఆర్డీ గిడ్ల భిమారావు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పిం చాల్సిన అధికారులు అవగాహన సదస్సులపై చిన్నచూపు చూడటం తగదని రాజోలు వైస్ ఎంపీపీ పోలుమూరి శ్యాంబాబు అన్నారు. అట్ర ాసిటీ అవగాహన సదస్సులను విస్మరిస్తున్న అధికారులపై ఎస్సీ కమిషన్ కు పిర్యాదు చేస్తామని దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో విఆర్వో తరుణ్ రాజు,పంచాయతీ కార్యదర్శి కె గణపతిరావు, జేఏసీ నాయకులు విప్పర్తి సాయిబాబు,శంకరపు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అసమానతలు, కుల విద్వేషాలకు అవకాశం ఇవ్వకూడదు

### మండల పరిపాలన అధికారి లక్ష్మణరావు



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**ప్రోటక్షన్ అఫ్ సివిల్ రైట్స్ 1955.ఎక్ట్ పౌర హక్కులు అవగాహన సదస్సు లొ భాగంగా జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు మండల మరియు గ్రామ రెవెన్యూ మరియు పోలీస్ అధి కారులు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నాలుగు గంట లకు గోడిలంక అంబెడ్కర్ నగర్ రామాలయం వద్ద గ్రామ అధికారి (సెకరేట్రి, రెవెన్యూ, అధి కారులు. సర్పంచ్, ఎంపీ టీసీ పరివేక్షణ లొ గ్రామ పాలక వర్గ ఉప సర్పంచ్ రుద్రరాజు లక్ష్మిప తిరాజు అధ్యక్షతన పౌర హక్కుల అవగాహన సదస్సు ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశనికి ముఖ్యతిధిగా విచ్చేసిన మండల పరిపాలన అధికారి లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రా మంలొ సామాజిక అస మానతలు ఉండకూడదని కుల విద్వే షాలుకు అవకాశం ఇవ్వకూడదని వివక్ష ఏ రూ పంలొ ఉన్న రుపుమపాలని చట్టలకు లోబడి శాంతి భద్ర తలకు విగ తం కలుగకుండా గ్రామ ప్రజలు జివిన విధా నం అలవ ర్చుకో వాలని గ్రామ ప్రజలంతా సంతోషంగా జీవిం చాలని అన్నారు. కేవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తుల సిరావు మాట్లాడుతు షెడ్యూల్ కులాల ప్రజల అను భవిస్తున్న అస మానతలు రూపు మాపే విధంగా ప్రత్యేక ద్రుష్టి చారించె విధంగా చర్యలు చేప ట్టాలని ప్రతి ఒక్కరు ఆలోచన చెయ్యాలని అన్నారు . ఈ కార్యక్రమంలొ వైస్ ఎంపిపి వడ్డి గంగ ఈఓ పిఅర్.డి ఇంచార్జి ఎన్ వి వి సత్యనా రాయణమూర్తి, మండల పరిపాలన అధికారి లక్ష్మణరావు, గ్రామ వి. అర్.ఓ. ఎమ్. చంద్రరావు, గ్రామ పరిపాలన అధికారి కే. సత్యనారాయణ మూర్తి విఅర్ఏ శ్రీను గ్రామ పెద్దలు పోతుల నాగేశ్వరరావు కటారి చంద్రరావు వడ్డి ఈశ్వరరావు కాశి నరసింహమ్మూర్తి బొంతు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ నేత నల్లా స్వామి జన్మదిన వేడుకలు



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నల్లా స్వామి పుట్టినరోజు సందర్భంగా అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో కత్తుల వరాలబాబు కుంచే వెంకన్న బాబు కైరం రాము కుంచే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో చిరు వ్యాపారులు మార్కెట్





**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** మెప్మా విభాగానికి సంభందించి పట్టణ పరస్పర సహాయ సహకార సమాఖ్య ఆధ్వర్యంలో రామచంద్రపురం మున్సిపల్ ఆఫీస్ వద్ద అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి అయిన వాసంశెట్టి సత్యం ప్రారంభించడం జరిగినది. ఈకార్యక్రమంలో స్వయం సహాయక సంఘ సభ్యులు తమ తమ ఉత్పత్తులు అనగా హ్యాండిక్రాఫ్స్, గృహోపకరణాలు, స్వీట్స్, బట్టలు,ఫ్యాన్సి సామాన్లు వంటి వివిధ వస్తువులు ప్రదర్శించి విక్ర యించడం జరిగింది. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఇలాంటి చిరు వ్యాపారాల ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్తితి మెరుగుపరుచుకోవడం చాలా సంతోషకరం అన్నారు. మహిళా అర్బన్ మార్కెట్ ను ప్రోత్సహిస్తూ 3 వేల రూపాయల వస్తువులను స్వయంగా ఖరీదు చేయడం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ పెద్ద పెద్ద మాల్స్ లో కొనేకంటే ఇలాంటి చిరు వ్యాపారస్తుల దగ్గర కొనుగోలు చేయడం వలన సదరు మహిళలకు చాలా ప్రోత్సాహకరంగా ఉంటుందని ఈవిధంగా అందరూ అలవాటుగా చేసుకోవాలి అని పిలు పునిచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి,వైస్ చైర్మన్ కె.శివాజీ,కౌన్సిలర్లు, టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, మెప్మా టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్ ఓ. మంగాదేవి, ఆర్పిలు, స్వయం సహాయక సంఘ సభ్యులు హాజరవ్వడం జరిగినది.

## నిరుద్యోగ యువతకు 45 రోజులపాటు టెట్,డీఎస్సీ ఉచిత కోచింగ్






**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతిభ కలిగిన పేద విద్యార్థులందరని ఉన్నత స్థానంలో చూడాలనే సంకల్పంతో రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు 45 రోజులపాటు టెట్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ డీఎస్సీపై ఉచితంగా కోచింగ్ ఇవ్వడం జరిగిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. బుధవారం రామచంద్రపురం విఎస్ఎం కళాశాలలో గత 45 రోజులుగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఇతర దాతలతో కలిసి ఉచితంగా ఏర్పాటు చేసిన టెట్,డీఎస్సీ కోచింగ్ పూర్తయిన నేపథ్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని పరీక్షకు హాజరుకానున్న నిరుద్యోగ యువతతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా రాష్ట్రంలో 16,437 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేశారన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని అందిపుచ్చుకుని నిరుపేద విద్యార్థులు సైతం ఉద్యోగాలు సాధించడానికి వారికి అవసరమైన టెట్ మరియు డీఎస్సీలకు రామచంద్రపురం పట్టణం విఎస్ఎమ్ కళా శాలలో గత 45 రోజులుగా ఉచితంగా కోచింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఉచిత శిక్షణా శిబి రంలో నిపుణులైన అధ్యాపకులచే సబ్జెక్టు వారీగా సుమారు 300 మంది నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన నిరుద్యోగ యువత అంతా పవిత్రమైన ఉపాధ్యాయులుగా ఎన్నిక కావాలంటూ మంత్రి శుభాశీస్సులు తెలిపారు. ఉచిత కోచింగ్ ఏర్పాటుచేసిన మంత్రి సుభాష్ బృందానికి, సహకరించిన దాతలకు, కోచింగ్ ఇచ్చిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. శిక్షణ పొందిన 300 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేశారు. అనంతరం మంత్రి ప్రతి అభ్యర్థికి హాల్ టికెట్స్ అందజేసి శుభాశీస్సులు తెలిపారు. ఈకార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, కెవిఆర్ హాస్పిటల్ డాక్టర్ సతీష్ కుమార్, విఎస్ఎం కళాశాల ప్రిన్సిపల్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ లో పనులు చేసిన ఫైల్స్ మాయం




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మున్సిపాలిటీ లో జనరేటర్ కు నెలకు అద్దె మార్కెట్ లో 24 వేలు మున్సిపాలిటీ చెల్లిస్తుంది 68 వేలు. కౌన్సిల్ హలులో తిరస్కరించిన అక్రమ పనులు చైర్మన్ ఛాంబర్ లో ఎలా ఆమోదం జరుగుతున్నాయి. అవినీతి పరాకాష్టకు చేరింది. సమగ్ర స్థాయిలో దర్యాప్తు చేయండి, అమలాపురం మున్సిపాలిటీ అవినీతి పై స్పందన లో టిడిపి, జనసేన కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు జిల్లా కలెక్టర్.... దివ్యసముఖమునకుజి అమలాపురం మున్సిపల్ జనసేన, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ వ్రాసుకున్న దరఖాస్తు విన్నపములు. అయ్యా, మా అమలాపురం మున్సిపల్ ఆఫీసులో చాలా అవినీతి జరుగుచున్నది. వర్కులకు సంబంధించిన ఫైల్స్ ల్స్ మాయం కావడం, ఆమోదించిన వర్కులు సరిగా చేయకుండా బిల్లులు చేసుకోవడం మరియు ఎంతో గౌరవమయిన మున్సిపల్ తీర్మానాలు మార్చి వ్రాయడం జరుగుచున్నది. వై.యస్.ఆర్. కౌన్సిలర్స్, కొంతమంది అధికారులు కుమ్మకై మున్సిపాలిటీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారు. చేస్తున్న వర్కు నాణ్యత పర్యవేక్షణ లేదు. ఉదాహరణ సి.సి.రోడ్ వేసిన నెలరోజులకే పైన మరలా తారు వేయడం, ముఖ్యంగా 27-08-2024వ తేదిన జరిగిన సాధారణ మున్సిపల్ సమావేశంలో అజెండాలోని అంశములు నెం. 2,3,4 మరియు 5లను తీర్మాణములు ఆమోదించకుండా వాయిదా వేయడమైనది. ఇది కౌన్సిల్ ఏకగ్రీవంగా వాయిదా వేయడమైనది. కానీ ఆ వాయిదా తీర్మానాన్ని మినిట్స్ బుక్ మార్చి వ్రాయడమైనది. ఇది మరలా తదుపరి కౌన్సిల్ సమావేశంలోకి తీసుకురావాలి, కానీ అధికారులు చైర్మన్ కౌన్సిలర్ వై.సి.పీ వారు కలిసి కౌన్సిల్ సమావేశంలో జరిగిన తీర్మానాన్ని మార్చి వారి స్వంత లబ్ధి కొరకు మినిట్స్ బుక్ లో ఆమోదించినట్లు వ్రాసి కాంట్రాక్టురుకు వర్కు ఆర్డరు ఇచ్చియున్నారు. ఇది చట్ట విరుద్ధం. అమలాపురం మున్సిపాలిటి అవినీతికి పరాకాష్ట. సుమారు 30 మంది కౌన్సిలర్స్, 40 మంది మున్సిపల్ అధికారులు, 20 మంది వరకు వివిధ పత్రికా విలేకరులు మధ్యలో జరిగిన తీర్మాణాన్ని మార్చి వ్రాయడం అన్నది పూర్తిగా చట్ట వ్యతిరేకం. కావున దీనిపై తమరు సమగ్ర విచారణ చేసి మున్సిపల్ నిధులు దుర్వినియోగం జరగకుండా కాపాడతారని కోరుచున్నాము. ఇప్పటి వరకు జరిగిన అనగా కౌన్సిల్ ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు జరిగిన వర్కులు, వెహికల్ రిపేర్లు డిజీల్ మెయిన్టెనెన్స్‌లో తీవ్రమయిన అవినీతి జరుగుచున్నది. ఉదాహరణకు 100 కెవిజనరేటర్ నెల వారి అద్దె మార్కెట్లో 24,000/- రూపాయలు కానీ మున్సిపాలిటీ వారు దానిని 68,000/-రూపాయలు చెల్లిస్తున్నారు. ఇలా ప్రతీ దాంట్లో అవినీతి జరుగుచున్నది. కావున తమరు జిల్లా మెజిస్ట్రేట్గా జిల్లా కలెక్టరుగా దీనిపై సరిఅగు విచారణ చేయించి అమలాపురం ప్రజలు కట్టే పన్నుల సొమ్ములు దుర్వినియోగం కాకుండా చేయగలరని కోరుచున్నాము. జనసేన, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు అమలాపురం మున్సిపాలిటీ.

## ప్రపంచ హార్ట్ డే సందర్భంగా. కార్డియాలజిస్ట్ లకు ఘన సన్మానం



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ప్రపంచ హార్ట్ డే సందర్భంగా సోమవారం కల్వకొలను తాతాజీ ది అసోసియేషన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఇంటిదగ్గర ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ అభిషేకవర్మ, డాక్టర్ గురు కిరణ్ లను తాతాజీ దుస్సాల్వాలతో సన్మానము చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అభిషేక వర్మ గుండెపోటు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు కూడా వివరించారు చాతిలో నొప్పి వస్తే గ్యాస్ నొప్పి అని ఈజీగా తీసుకోకుండా ఈసీజీ తీయించుకుంటే మంచిదని చెప్పారు. ఈ కార్య క్రమంలో ది అసోసియేషన్ చాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ, సెక్రెటరీ నాగేశ్వ రావు తిక్కిరెడ్డి రాంబాబు కుప్పాల రామకృష్ణ నిమ్మకాయల సుబ్బారావు లం కలపల్లి సుబ్బారావు, ఎర్ర సతీష్ , సంగినేడి బాబులు, కడప బాబ్జి, దొమ్మేటి త్రి మూ ర్తులు, మురళీకృష్ణ, సాధనాల వెంకన్న బాబు పట్నాల రమణ, సామాజిక సేవ కురాలు జెల్లీ సుజాత తదితరులు పాల్గొన్నారు సూచనలు సలహాలు విని వారిని అభినందించారు ఇటువంటి కార్యక్రమాన్ని జరిపిన తాతాజీ కి ధన్యవాదాలు తెలిపారు

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...




కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం/ అక్టోబర్/1/2024

04

www.viswamvoice.com


## బీజేపీ ఆధ్వర్యంలో
# క్రీడాకారులకు సత్కారం




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన సేవా కార్యక్రమాల్లో భాగంగా క్వారీ సెంటర్ బీజేపీ కార్యాలయం నందు భారతీయ జనతా పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు ఆధ్వర్యంలో క్రీడాకారులకు చిరు సర్కార కార్యక్రమం నిర్వహించారు. రాజమండ్రి నుండి ప్రాతినిధ్యం వహిస్తూ జిల్లా మరియు రాష్ట్ర స్థాయి లో ప్రతిభ కనబరుస్తన్న క్రికెట్ క్రీడాకారిణి ఎస్.హారిక, క్రికెట్ క్రీడాకారుడు జి.మోజెస్ మరియు ఫుట్ బాల్ క్రీడాకారిణి ఎమ్.శ్రీలత లను కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సోము వీర్రాజు చిరు సత్కారంతో గౌరవించగా స్థానికులు బిల్డర్ కొత్త బాలసుబ్రహ్మణ్యం సౌజన్యం తో నగదు ప్రోత్సాహకాన్ని క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు రాజమండ్రి కి చెందిన ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారుల సత్కరించటం జరిగిందని , నరేంద్రమోదీ సారధ్యంలో దేశంలో క్రికెట్ ,బ్యాట్మింటన్ ,హాకీ ,అథ్లెటిక్స్ మరియు ఇతర క్రీడల్లో భారత్ బాగా రాణిస్తున్నదని ,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆటగాళ్లు కు అన్ని విధాలా సహాయం అందిస్తుంది అని , ఆటగాళ్లు శిక్షణ మరేదైనా పరంగా పుష్కలమైన సౌకర్యాలు పొందుతున్నారని ,అదే విధంగా ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ద్వారా పాఠశాల స్థాయి కళాశాల స్థాయి నుండి కబడ్డీ మరియు ఇతర క్రీడల్లో రాణిస్తున్న వర్ధమాన క్రీడాకారులకు అద్భుతమైన వేదికని ,స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నుండి ప్రోత్సాహం క్రీడాకారుల నైతికత ను పెంచుతుందని ,ముఖ్యంగా 2023 క్రికెట్ ఫైనల్ లో ఓడిన భారత పురుషుల జట్టు క్రీడాకారులను కలిసి ప్రధాని ప్రోత్సహించగా 2024 క్రికెట్ లో విజేత గా నిలిచిన అదే భారత జట్టు ను అభినందించడం మనము చూడటం ద్వారా నరేంద్రమోదీ క్రీడల కి ఇస్తున్న ప్రాధాన్యత ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని,సోమవారం ఉదయం సత్కరించబడిన క్రీడాకారులు మరింత శిక్షణ పొంది జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి క్రికెట్ కోచ్ జె. హరినాధరెడ్డి,ఫుట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ కిషోర్ బాబు , ఫుట్ బాల్ కోచ్ మణికంఠ మరియు బీజేపీ నాయకులు రొంగల గోపి శ్రీనివాస్,కురగంటి సతీష్,కాలెపు సత్యసాయిరామ్,బేతిరెడ్డి ఆదిత్య , కందికొండ రమేష్ ,డా. అనురాధ , వీరా వీరంజనేయులు,యనాపు ఏసు,బాబ్జి మాస్టర్ ,పి రవిశంకర్, పైబోయిన సురేంద్ర,అడపా వర ప్రసాద్,నందివాడ సత్యనారాయణ, రామారావు,అట్లూరి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## పెదపాటి విష్ణుకి గౌరవ డాక్టరెట్
# అవార్డు ప్రదానం
### పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం



**మండపేట,విశ్వం వాయిస్ న్యూస్ :** ఫ్రెండ్స్ అండ్ ఫ్రెండ్స్ సేవా సమితి ఛైర్మన్, గ్రామీణ వైద్యులు పెదపాటి విష్ణుకు గౌరవ డాక్టరేట్ అవార్డు మరియి,మహాత్మా గాంధీ నేసనల్ పీస్ అవార్డు ఒకే వేదికపై ప్రముఖుల చేతుల మీదగా అందుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం కేశవరం గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ అండ్ ఫ్రెండ్స్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు,గ్రామీణ వైద్యులు పెదపాటి విష్ణుకు సామాజిక సేవారంగంలో సెప్టెంబర్ 29 ఆదివారం హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్డు బొగ్గులకుంట లోని తెలంగాణ సరస్వతీ పరిషత్ ఆడిటోరియంలో ఆసియా వేదిక్ అంతర్జాతీయ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ స్ఫూర్తి అకాడమీ స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ అండ్ ఫ్రెండ్స్ సేవా సమితి అధ్యక్షులు గ్రామీణ వైద్యులు పెదపాటి విష్ణుకు గౌరవ డాక్టరేట్ అవార్డు మరియు మహాత్మ గాంధీ ఇంటర్నేసనల్ పేస్ అవార్డు అందుకున్నారు...స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా పలు సంస్థలలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ ఫ్రెండ్స్ అండ్ ఫ్రెండ్స్ సేవా సమితి ఎన్జీవో సంస్థను స్థాపించి తన వంతుగా సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ... సామాజిక సేవే తన జీవిత ఆసియమని సమాజ సేవ కోసం నిత్యం ఎన్నో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అనే ఒక మంచి ఆశయంతో అనేక సేవలు అందిస్తున్నారు రక్తదానం అంటే ప్రాణదానమని నలుగురికి తెలియజేస్తూ అనేకమంది యువతలో చైతన్యం కలిగిస్తూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి రక్త దానం చేస్తూ ఎందరో ప్రాణాలను కాపాడుతూ రక్తదాతగా ప్రాణదాతగా ఆపదలో ఆపద్బాంధవుడుగా నిలిచారు... ఒక పక్క సమాజంలో జరిగే అన్యాయాలు నిలదీస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ గ్రామీణ వైద్యులుగా సేవలందిస్తూ అవసరమైన చోట ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు వికలాంగు ఆశ్రమాలలో రోడ్ సైడ్ బి క్షాటకులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం చలికాలంలో నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంచిపెట్టడం మండు వాసవిలో చలివేంద్ర కార్యక్రమాలు నిర్వహించడం కరోనా కష్ట కాలంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమంది అనాధలకు ఆకలి తీర్చే ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అనేకమందికి ఆరోగ్య రిత్య అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఆకలితోవున్న పేద ప్రజలకు బియ్యము నిత్యవసర సరుకులు ఏర్పాటు చేశారు...అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ పలు రంగాల్లో రాణిస్తున్నందుకుగాను పెదపాటి విష్ణుకు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేయడం జరిగిందని ఆకుల రమేష్ తెలిపారు. ఫ్రెండ్స్ అండ్ ఫ్రెండ్స్ సేవా సమితి అధ్యక్షులు గ్రామీణ వైద్యులు పెదపాటి విష్ణుకు గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలపారు.

## తిరుమల లడ్డును అపవిత్రం చేసిన వారిని
# కఠినంగా శిక్షించాలి






**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలో పవిత్ర పుణ్యక్షేత్రం కలియుగ వైకుంఠ ప్రపంచ ప్రఖ్యాతి పొందిన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి లడ్డూను అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీ వెంకటేశ్వర దుర్గ కోళ సంబరం సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. రామచంద్రపురం పట్టణ స్థానిక రాజగోపాల్ సెంటర్ నుండి ఆర్డీవో కార్యాలయం వరుకు చేరుకుని ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కొల సంబరం గురువులు కళాకారులు వెంకటేశ్వర స్వామికి చెందిన కథ పాడుతూ భారీ మేళాలతో ప్రధాన రహదారి మీదుగా భారీ ఊరేగింపు నిర్వహించి తమ నిరసన తెలిపారు. ఈసందర్భంగా మీడియా ద్వారా మాట్లాడుతూ 350 సంవత్సరాల క్రితం వెల్లకు చెందిన చిక్కాల వారి కుటుంబం స్వామివారి కథను రాసి రాష్ట్ర వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ప్రదర్శించడం జరుగుతుందని వివరించారు. ఈ కథ రాసిన చిక్కాల వారు తిరుమల తిరుపతికి వెల్ల గ్రామం నుండి కాలినడకన వెళ్లి కాలినడకన వచ్చి ఈ కథ గానం రచించినట్లు తెలిపారు.


కలియుగ దైవం వెంకటేశ్వర స్వామికి కోల సంబరం గురువులకు, దుర్గాదేవి సంబరం గురువులకు సనాతన ధర్మం పరంగాను సాంప్రదాయ పరంగాను వందలాది సంవత్సరాలుగా వెంకటేశ్వర స్వామితో అనుబంధ పరంపర కొనసాగుతుంద న్నారు. అందులో భాగంగా వెంకటేశ్వర స్వామిని దుర్గాదేవిని కొలిచే వీరు వీరు ఇరువురిని పవిత్రంగా భావిస్తారని, అటువంటి వెంకటేశ్వర స్వామి లడ్డు కల్తీ జరగటం దారుణమ న్నారు. నియమ నిష్టలతో సాగే వెంకన్న దర్శనం పూర్తి అయి మరలా స్వస్థలా లకు చేరి దీపారాధన అనంతరం మాత్రమే మాంసా హారం తీసుకుం టారు అప్పటివరకు ఉపవా సంతోను, కేవలం శాఖాహార భోజనంతోను స్వామిని కొలవడం జరుగుతుందని, అలాంటి తిరుమలలో అపవిత్రం జరిగిందని వార్త మమ్ములను ఎంతగానో కలిసి వేసిందని తక్షణమే ధోసులను శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీక్షకు ఉపక్రమించడం అభినందనీయమని,అది సనాతన ధర్మానికి శ్రీరామరక్షానే అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రెసిడెంట్ ఈత దుర్గారావు గౌరవ అధ్యక్షుడు కోట శ్రీనివాసు,కథా రచయిత మనవడు చిక్కాల జూనియర్ కాటయ్య,వెల్ల ఎంపీటీసీ చిక్కాల స్వామి కాపు,కామెర్ల వైద్యులు పాముల వీరభద్రరావు, జనసేన నాయకుడు చిక్కాల దొరబాబు, వాసంశెట్టి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



## మణి అన్న బ్లడ్ ఆర్మీ ఫౌండర్
## డాక్టర్ పెంటగట్ల మణికుమార్‌కు
# గౌరవ డాక్టరేట్ ప్రధానం

**రాజానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా,రాజానగరం మండలం నియోజకవర్గం కోండగుంటూరు గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు మణి అన్న బ్లడ్ ఆర్మీ ఫౌండర్, ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరి ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పెంటగట్ల మణికుమార్ కు హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్ బొగ్గుల కుంటలోని, తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ఆసియా అంతర్జాతీయ కల్చరల్ రీసెర్చ్ యూని వర్సిటీ, స్ఫూర్తి సర్వీస్ అకాడమీ వారు ఆధ్వ ర్యంలో గౌరవ డాక్టరేట్ అవార్డును ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు డాక్టర్ ఆకుల రమేష్ ఇతర ప్రముఖులు చేతులు మీదగా అందించడం జరిగింది.డాక్టర్ పెంటగట్ల మణికుమార్ గత 10 సంవత్స రాలుగా దుప్పట్లు, చీరలు పంపిణీ, అనేక రక్తదాన శిబిరాలు ఏర్పాటు 5300 పైగా పెషెంట్లకు రక్తం సకాలంలో ఏర్పాటు చేయుట, మొక్కలు నాటుట, హాస్పిటల్లో చికిత్స పోందు తున నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం, వేసవి కాలంలో చలివేంద్రలు ఏర్పాటు చేయుట, నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేయుట, పుట్టిన రోజులుకు పెళ్లి రోజులకు అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమలు నిర్వహించుట, భారతీయ చట్టాలు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజా సమస్యలు పై పోరాటం చేయడం, పిల్లలకు నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ, పలు సంస్థలలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ తన వంతుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తు, పలు రంగాలలో రాణిస్తున్నందుకుగాను 400 పైగా అవార్డులు, సత్కారాలు పోందిన డాక్టర్ పెంటగట్ల మణికుమార్ కు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేయడం జరిగింది అన్నారు. డాక్టర్ పెంటగట్ల మణికుమార్ గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నందుకు కోండగుంటూరు గ్రామ ప్రజలు, గ్రామ నాయకులు, వివిధ జిల్లాల నాయకులు ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు,వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసియా అంతర్జాతీయ కల్చరల్ రీచర్చ్ యూనివర్సిటీ వారు,లాల్ పి.హెచ్.డి., కింగ్ కోటి యూనియన్ బ్యాంక్ మేనేజర్, స్ఫూర్తి అకాడమీ సంస్థ నిర్వాహకులు ఆకుల రమేష్, ప్రధాన కార్యదర్శి ఇమిడిశెట్టి రవీందర్, పెంటగట్ల గంగాధర్, పెంటగట్ల అజయ్, గణేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ఏర్పాట్లు పూర్తి





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కోసం రూ.101 కోట్ల 95 లక్షల 95 వేల 500 లని సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 9,041 క్లస్టర్ల పరిధిలో 4,858 మంది పెన్షన్ పంపిణీ సిబ్బందిని నియమించి, పెన్షన్ లబ్దిదారులతో మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. అక్టోబర్ ఒకటవ తేదీ మంగళవారం ఉదయం నుంచే ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని క్షేత్ర స్థాయి అధికారులకి, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా స్థానిక ప్రజాప్రతినిధులు సమక్షంలో లబ్దిదారులకు ఇంటి వద్దనే పంపిణి చేయనున్నట్లు తెలిపారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ




**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు నిరుద్యోగ యువతకు 45 రోజులపాటు టెట్, డిఎస్సిపై ఉచితంగా కోచింగ్ ఇచ్చినట్టు మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. బుధవారం రామచంద్రపురం విఎస్ఎం కళాశాలలో 45 రోజులపాటు మంత్రి, ఇతర దాతలతో కలిసి ఉచితంగా ఏర్పాటు చేసిన కోచింగ్ పూర్తయిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా రాష్ట్రంలో 16,437 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి మెగా డిఎస్సిపై తొలి సంతకం చేశారన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని అందిపుచ్చుకుని నిరుపేద విద్యార్థులు సైతం ఉద్యోగాలు సాధించడానికి వారికి అవసరమైన టెట్, డిఎస్సిలకు పట్టణంలోని విఎస్ఎమ్ కళాశాలలో 45 రోజులుగా ఉచితంగా కోచింగ్ ఇచ్చినట్టు తెలిపారు. ఉచిత శిక్షణా శిబిరంలో నిపుణులైన అధ్యాపకులచే సబ్జెక్టు వారీగా సుమారు 300 మంది నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చామని, శిక్షణ పొందిన నిరుద్యోగ యువత అంతా ఉపాధ్యాయులుగా ఎంపికవ్వాలని ఆయన ఆకాంక్షించారు. శిక్షణ పొందిన 300 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. అనంతరం మంత్రి ప్రతి అభ్యర్థికీ హాల్ టికెట్స్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, కెవిఆర్ హాస్పిటల్ డాక్టర్ సతీష్ కుమార్, విఎస్ఎం కళాశాల ప్రిన్సిపల్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో పోక్సో కేసు నమోదు
### 17 ఏళ్ల బాలికపై అత్యాచారం.. 15 రోజుల జ్యుడిసియల్ రిమాండ్




**రామచంద్రాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** పట్టణంలో గుబ్బలవారి పేటకు చెందిన గుత్తుల బాల వెంకట కృష్ణ గత కొంత కాలంగా రామచంద్రాపురం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియెట్ రెండొవ సంవత్సరం చదువుతున్న 17 సంవత్సరాల మైనర్ బాలిక వెంట పడి ప్రేమిస్తునాను వేదిస్తూ 16.08.2024 తేదీన మధ్యానం అమ్మాయి ఇంట్లో ఒంటరిగా ఉండగా మద్యం చెవించి ఇంటికి వెళ్ళి పెళ్లి చేసుకుంటాను అని,తన కోరిక తీర్చమంటూ అమ్మాయి పై చేతులు వేసి తన ఒంటరి తనాన్ని ఆసరాగా చేసుకొని శారీరకంగా అనుభవించినట్లుగా కేసు నమోదు చెయ్యడం జరిగింది.రామచంద్రాపురం ఎస్సై సీర్.నెంబర్. 205/2024 యు/ఎస్ 64, 78, 351 (3) బిఎన్ఎస్ అండ్ సెక్షన్: 3ఆర్/డబ్ల్యు 4 అఫ్ పోక్సో పిఓసిఎస్ఓ యాక్ట్ అఫ్ రామచంద్రపురం పోలీస్ వారు కేసు నమోదు చేసినట్లు,ఈకేసులో ముద్దాయి అయిన గుత్తుల బాల వెంకట కృష్ణను 29.09.2024 తేదీ సాయంత్రం రామచంద్రాపురం చింతపల్లి సూరన్న నగర్ లో అరెస్ట్ చేసి 15 రోజుల జ్యూడిసియల్ రిమాండుకు తరలించినట్లు తెలియజేసారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం సర్కిల్ పరిధిలో ఈవ్ టీజింగ్ కు పాల్పడటం, ప్రేమ పేరుతో అమ్మాయిలు అబ్బాయిలు కలిసి తిరగటం వంటివి చేయరాదని,అమ్మాయి మైనర్ అయిన సందర్భాలలో అమ్మాయికి ఇష్టం అయినప్పటికీ అమ్మాయి యొక్క తల్లితండ్రులు ఫిర్యాదు చేసినట్లయితే ఖచ్చితంగా అబ్బాయిపై కేసు నమోదు చేసి జైలుకు పంపటం జరుగుతుందని,ఈ విషయాన్ని ముఖ్యంగా అబ్బాయిల తల్లితండ్రులు గమనించుకోవాలని హెచ్చరించారు.

## స్వర్ణాంధ్ర విజన్ 2047పై అవగాహన సదస్సు

### స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర విజన్ 2047:స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ అనే అంశంపై అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.కె.రత్న మాణిక్యం తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న ఆర్థికపరమైన కార్యకలాపాలు 2047 నాటికి మరింత అభివృద్ధి సాధించాలని,రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని, చదువుకునే విద్యార్థులు వృత్తి నైపుణ్య విషయాలు బాగుగా నేర్చుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ నేటి ఆర్థిక అభివృద్ధికి భౌతికంగా ప్రకృతి పరమైన అడ్డంకులు వస్తాయని, వాటిని ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు ప్రజలు కలిగి ఉండాలన్నారు. ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి జి. వెంకట్రావు మాట్లాడుతూ 2047 నాటికి ఈ రాష్ట్ర ఆర్థిక సరళీకరణలో అనేక మార్పులు వస్తాయని, ప్రజలు ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి సిద్ధంగా ఉన్నట్లయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలో అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరంతరాయంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు'అందిస్తున్నాం

### - నారా భువనేశ్వరి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజలకు ఉపయోగపడేలా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. స్థానిక రాజమండ్రి ప్రకాశం నగర్లో గోరంట్ల శాంతారావు మెమోరియల్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో 'ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్'ను ఆమె ప్రారంభించారు. 1997లో ప్రారంభించిన ఈ ట్రస్ట్.. విద్య, వైద్యం, మంచినీటి సౌకర్యం, వంటి కార్యక్రమాలను కొనసాగిస్తోందని ఆమె తెలిపారు.

## జిల్లా ఎక్సైజ్ అధికారిగా లావణ్య బాధ్యతలు స్వీకరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా ఎక్సైజ్ అధికారిగా సిహెచ్.లావణ్య బాధ్యతలను స్వీకరించడం జరిగింది. సెబ్‌ను ఎక్సైజ్ శాఖలో విలీనం చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్‌గా విధులను నిర్వహిస్తున్న లావణ్యని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ఎక్సైజ్ అధికారి బదలీ చెయ్యడం జరిగిందని తెలిపారు.తొలుత ఏపీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ గా ఆగస్ట్ 2010 నుంచి మే' 2012 బాధ్యతలు నిర్వహించారు. తదుపరి సహాయ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా మే'12 నుండి ఏప్రిల్' 14 వరకు శిక్షణ పొందారు. తొలి పోస్టింగ్‌గా మే'14 నుండి జూన్'16 వరకు ప్రొద్దుటూరు సహాయ ప్రోహివిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ తదుపరి జూలై'16 నుండి సెప్టెంబర్'18 వరకు ఒంగోలు లో పని చెయ్యడం జరిగింది. అనంతరం ఏపీఎస్ బీసీ ఎల్ అనకాపల్లి డిపో మేనేజర్‌గా ప్రో మరియు ఎక్సైజ్ సూప్‌డిట్‌గా పదోన్నతి పొంది అక్టోబర్ 18 నుండి అక్టోబర్ 19 వరకు విధులను నిర్వర్తించడం జరిగింది. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ జాయింట్ డైరెక్టర్‌గా జనవరి 20 నుంచి మే'20 వరకూ, తదుపరి సేబ్ ప్రధాన కార్యాలయంలో జూన్ 20 నుండి జూలై 23 వరకు, అనంతరం ఆగస్టు 23 నుండి ఇప్పటి వరకు ఏపీఎస్ బీసీఎల్ ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్న బదలీపై రాజమహేంద్రవరం రావడం జరిగింది.

## ఎపి టైలర్స్ సొసైటీల సమాఖ్య రాష్ట్ర నాయకత్వం ఎన్నిక



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎపి టైలర్స్ సొసైటీల సమాఖ్య రాష్ట్ర నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. స్థానిక అన్నపూర్ణమ్మ పేటలోని నగర నాయి బ్రాహ్మణ అసోసియేషన్ హాల్లో ఎపి టైలర్స్ సొసైటీల సమాఖ్య సమావేశం జరిగింది. వివిధ జిల్లాలకు చెందిన పలు టైలర్స్ సొసైటీల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా టైలర్స్ ఫెడరేషన్‌కు సంబంధించి రాష్ట్ర నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొగులమల్లి మల్లికార్జున రావు (ఒంగోలు), కార్యదర్శిగా డి ఎన్ ఎస్ సుబ్రహ్మణ్యం (కాకినాడ), కోశాధికారిగా బసవ దుర్గారావు (విజయవాడ) లను ఎన్నుకున్నారు. మిగిలిన కార్యవర్గ సభ్యులను త్వరలోనే ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టైలర్స్ ఫెడరేషన్ ఏర్పాటు కోసం సొసైటీలు ఈ సమావేశం ఏర్పాటు చేసుకొని పలు తీర్మానాలు చేసుకున్నట్లు తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా రాష్ట్ర నాయకత్వం పని చేస్తుందన్నారు. కాగా ఈ సమావేశానికి ఏపీ టైలర్స్ కోఆపరేటివ్ సొసైటీలు జిల్లా లవారిగా 206 సొసైటీ ల వారు హాజరయ్యారు. ఈ సమావేశంలో పాపారావు (శ్రీకాకుళం), సత్యనారాయణ (పొందూరు), దొడ్డి నాగేశ్వరరావు (ఏలూరు), బత్తుల కొండలరావు (గొల్లప్రోలు), వానపల్లి ప్రసాదరావు (ఉంగుటూరు) జక్కంశెట్టి స్వామి (కోనసీమ), మురళి కృష్ణ (కోనసీమ), కోనా రమేష్ (విశాఖ), గంగరాజు (విశాఖ), కోసన కామేశ్వరరావు (కోనసీమ), నెలటూరు సత్యనారాయణ (ద్వారక తిరుమల), దొంగ సత్యనారాయణ (కోనసీమ), పిటి మూర్తి (రావులపాలెం), గోపాల కృష్ణ పాండా (మన్యంజిల్లా), అమీర్ జానీ (పొన్నూరు), పట్నాల అంజిబాబు (రాజమండ్రి), ఒంపోలు పోసిబాబు (తాళ్ళపూడి), పడవల సత్యనారాయణ (మొగల్తూరు) తదితరులు పాల్గొన్నారు.


## ఒక్కోసారి ఫాల్స్ పాజిటివ్ వచ్చినా రావచ్చు

### - టీటీడి లడ్డు వివాదంపై డాక్టర్ అనసూరి పద్మలత శాస్త్రీయ విశ్లేషణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తిరుమల లడ్డూలో వినియోగించిన నెయ్యిలో కల్తీ జరిగి ఉండకపోవచ్చని పల్మనాలజిస్ట్, డయాబెటీస్ ఎడ్యుకేషనిస్ట్ డాక్టర్ అనసూరి పద్మలత అభిప్రాయపడ్డారు. లడ్డూ వివాదంపై రకరకాల వ్యాఖ్యానాలు, చర్చలు జరుగుతున్న నేపథ్యంలో డాక్టర్ పద్మలత స్పందిస్తూ శాస్త్రీయ విశ్లేషణ చేస్తూ,తన అభిప్రాయాన్ని వెల్లడించారు. 'ఒక వ్యక్తికి షుగర్ 100కంటే తక్కువ ఉన్నప్పటికీ యూరిన్ లో షుగర్ ఉన్నట్లు రావచ్చు. ఎందుకంటే, మల్టీ విటమిన్ టాబ్లెట్ వేసుకున్నా, విటమిన్ సి టాబ్లెట్ వేసుకుని వచ్చాక టెస్ట్ చేస్తే యూరిన్‌లో షుగర్ ఉన్నట్లు వస్తుంది. అంతమాత్రం చేత కంగారు పడక్కర్లేదు. దీన్నే ఫాల్స్ పాజిటివ్ అంటారు. అలాగే తిరుమల లడ్డూలో వాడిన నెయ్యిలో కల్తీ పదార్థాలు ఉన్నట్లు గుజరాత్ ల్యాబ్ రిపోర్టులో వచ్చినంత మాత్రాన కల్తీ జరిగినట్లు కాదు. ఎందుకంటే, ఆవులకు నవధాన్యాలు వంటివి చాలా చాలా పెడుతూ ఉంటాం. ఆవిధంగా అవి విజిటబుల్ ఆయిల్‌గా మారుతుంది. ఆవుపాల లోనే అది మిళితమై నెయ్యిలో విజిటబుల్ ఆయిల్ కలిసినట్లు రిపోర్టులో వస్తే,దాన్ని ఫాల్స్ పాజిటివ్‌గా చెప్పవచ్చు' అని ఆమె శాస్త్రీయంగా పోల్చి చెప్పారు. అలాగే బయట నెయ్యి కిలో వెయ్యి రూపాయలు ఉన్నప్పటికీ వెల్తాన్నుల లెక్కన హోల్ సేల్‌గా తిరుమలకు ఇవ్వడం వలన రేటు చాలా వరకు తగ్గిపోతుందని ఆమె పేర్కొన్నారు. అందుచేత రేటు విషయంలో కూడా అనుమానించాల్సిన అవసరం లేదని ఆమె అభిప్రాయపడ్డారు.

## పలు సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన సీపీఎం బృందం



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను పలు సమస్యలపై సిపిఎం నాయకులు సోమవారం కలిసి వినతి పత్రం అందించారు. పోలవరం నిర్వాసితులకు పునర్వసం మరియు రియాబిటేషన్ తక్షణమే పూర్తి చేయాలి రంపచోడవరం నియోజకవర్గంలో 11 మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలి. దేవీపట్నం మండలం గోదావరిలో చేపల వేట నిర్వహించి లక్షల రూపాయలు అక్రమాలకు పాల్పడిన వారిపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు క్రింద నష్టపోయిన స్థానిక గిరిజన నిర్వాసితులకు గోదావరిలో చేపలు పట్టే అవకాశం కల్పించాలనీ వినతి పత్రం అందజేశారు. కలెక్టర్‌ని కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన్న.కిరణ్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం వాణిశ్రీ,పల్లపు.వెంకట్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సిరిమల్లి రెడ్డి, విద్యాసాగర్, మడకం.శంకరమ్మ. తదితరులు ఉన్నారు.

## కొత్తపేట నియోజకవర్గం శ్రీ కృష్ణ యాదవ సంఘం నూతన కమిటీ ఏర్పాటు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆలమూరు మండలం ఆలమూరు గ్రామంలో మెయిన్ సెంటర్ శ్రీకృష్ణుని గుడి వద్ద కొత్తపేట మండలం రావులపాలెం మండలం ఆత్రేయపురం మండలం ఆలమూరు మండలాల కొత్తపేట నియోజకవర్గ యాదవులు నూతన కమిటీని ఏర్పాటు చేయడమైనది. నియోజకవర్గ నూతన ప్రెసిడెంట్ గా ఆలమూరు గ్రామం గంగుల వీరబాబు పలివెల గ్రామం బయ్య వెంకన్న వైస్ ప్రెసిడెంట్ గా ఆత్రేయపురం మండలం మెరుగుమోవల మాధవరావు సెక్రెటరీ గా రావులపాలెం మండలం జాయింట్ సెక్రెటరీ గా కానబోయినరాజు రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామం పాశం చింతారావు యాదవ్ ట్రెజరర్ గా ముంగర శ్రీనివాసు మాగపు రాధాకృష్ణ వంట్ర పాటిమనోహర్ వంట్రపాటి సుబ్రహ్మణ్యం గుండుగోను సత్యనారాయణ ఎరక సత్యనారాయణ మెంబర్స్ గా నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు చవాల జగన్నాథం,నూని రామకృష్ణ మరియు మరియు నాలుగు మండలాల యాదవ సోదరులు గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఒలింపిక్ క్రీడలలో మండలం ఉపాధ్యాయుల గెలుపు హార్షనీయం





**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** యు.టి.ఎఫ్. కూనవరం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం లోని ముసురుమిల్లి ఆశ్రమ హైస్కూల్ మైదానంలో ఆదివారం నాడు యు.టి.ఎఫ్.ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టీచర్స్ ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించడం జరిగింది.ఈ టీచర్స్ ఒలింపిక్ క్రీడలలో వివిధ మండలాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. అందులో వాలిబాల్, బ్యాడ్మింటన్ షెటిల్, చెస్, క్యారమ్స్, షాట్ పుట్, రన్నింగ్, వాకింగ్ జాగింగ్, క్రికెట్ మొదలుగు ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ఆటలు పోటీలలో కూనవరం మండలం ఉపాధ్యాయులు క్యారమ్స్ లో యం.ప్రమీళ నర్సింగపేట వారు ప్రథమ స్థానంలో గెలుపు పొందడం జరిగింది.అదే విధంగా చెస్ క్రీడల్లో కె.కుమారి యం.పి.పి.ఎస్. పంద్రాజుపల్లి ఉపాధ్యాయులు ద్వితీయ స్థానంలో, సింగిల్స్ మహిళా విభాగంలో షెటిల్‌లో కుంజా.శాంత యం.పి.పి.ఎస్. కూళపాడు ఉపాధ్యా యులు ద్వితీయ స్థానం,బి.ఆనంద్ షెటిల్ ద్వితీయ స్థానంలో జిల్లా స్థాయిలో గెలుపు పొందడం హార్షనీయం అని అలాగే వారికి ప్రత్యేక అభినందనలు యు.టి.ఎఫ్. తరుపున తెలియజేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లా అధ్యక్షులుగా విశ్వరూప్ నియామకం పట్ల హర్షం



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా వైసిపి అధ్యక్షులుగా మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ నియామకం పట్ల మండపేట వైసిపి జేసియస్ ఇంచార్జ్ యరమాటి వెంకన్నబాబు హర్షంవ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పార్టీ అధ్యక్షులుగా పార్టీపై నిబద్ధత, సీనియారిటీ, సమర్థతతోకూడిన నాయకత్వ పట్టిమగల పినిపే విశ్వరూప్ ని ఎంపిక చేయడం హర్షణీయమన్నారు. దివంగత మహానేత వైయస్.రాజశేఖర్ రెడ్డికి అనుంగ శిష్యుడు, నాలుగు పర్యాయాలు మంత్రిగా అనుభవం ఉన్న నాయకుడు,మంత్రిగా పదవి కాలం ఉన్నప్పటికీ జగన్ పెట్టిన వైసిపి పార్టీ కోసం పదవిని కూడా తృణప్రాయంగా వదిలి ఆయన వెంట నడిచిన విశ్వరూప్ అని కొనియాడారు.అన్ని సామాజిక వర్గాలలోను మంచి పట్టు సాధించి సమర్థత గల నేతగా వివాదరహితుడైన పినిపే విశ్వరూప్ తో కలిసి మండపేట నియోజకవర్గం ఇంచార్జ్ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులంతా రాబోయే రోజుల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని వెంకన్న బాబు తెలిపారు.

## వన్నెచింతలపూడి హైస్కూల్ కాంప్లెక్స్ వేరేచోటకు తరలింపుపై స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్ని సదుపాయాలు ఉన్న స్కూల్ కాదని, ప్రస్తుతం ఉన్న స్కూల్ కాంప్లెక్స్ వేరే చోటకు మార్పు చేయడం దారుణమని విద్యకమిటీ సభ్యుడు పరమట భీమ మహేష్ సోమవారం స్పందన కార్యక్రమంలో స్కూల్ కమిటీ సభ్యులు తో కలిసిజిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా భీమ మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ వారు రాష్టంలో అన్ని స్కూల్ కాంప్లెక్స్ లను సదుపాయాలు బట్టి ఏర్పాటు చేయాలనీ ఆదేశిస్తే, అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి (సమనస) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లు సుమారు 288విద్యార్థుల, 14మంది ఉపాధ్యాయులు, 18 తరగతి గదులు,విశాలమైన ఆట స్థలము ఉన్న గాని కొన్నాళ్ళు గా స్కూల్ లొ ప్రతి నెలకు రెండు రోజులు సమావేశం జరుగుతున్న వాటికీ సంబంధించి అన్ని సదుపాయాలు ఉన్నగాని అమలాపురం విద్యాశాఖ అధికారులు ఈ నిబంధనలు పాటించకుండా వన్నె చింతలపూడి స్కూల్ కాంప్లెక్స్ తరలిస్తున్నారని తెలిపారు. ఇప్పటికి అయినా అధికారులు పునరాలోచన చేసి అన్ని సదుపాయాలు ఉన్న వన్నె చింతలపూడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉన్న స్కూల్ కాంప్లెక్స్ వేరే చోటకు తరలించకుండా అక్కడే ఉంచాలని అధికారులును భీమ మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో వస్కా సత్యానందం, పరమట భవాని మరియు విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి న్యాయవాదుల క్రీడా పోటీలు

### - అందరూ పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి
### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అందరూ పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని,దీని ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవచ్చునని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. గత రెండు రోజులుగా రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్, బారాసోసియేషన్ హాలుల్లో జరుగుతున్న ఏపీ రాష్ట్రస్థాయి న్యాయవాదుల షటిల్ బ్యాట్మెంటన్, క్యారమ్స్,చెస్ పోటీలు ఆదివారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ తనకు చిన్ననాటి నుంచి ఎంతో ఆసక్తి అని, క్రీడా స్ఫూర్తితోనే పోటీ తత్వం నిలవరుచుకొని తాను న్యాయమూర్తి అయ్యానన్నారు. అనంతరం విజేతలకు బహుబతులు మరియు ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తవ్వల వీరేంద్రనాథ్, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు, జనరల్ సెక్రెటరీ పెళ్లూరు రమేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ కాశి శ్రీనివాసరావు, ట్రెజరర్ కర్ర హనుమంతరావు, జాయింట్ సెక్రటరీ ధర్నాలకోట వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బీరా అరుణ్ కుమార్, కాస్మోపాలిటన్ క్లబ్ అధ్యక్షులు డీవీవి త్రినాథ్, సీనియర్ న్యాయవాదులు పివస్ గోపాల్, పి ఎల్ ఎన్ ప్రసాద్, సునీల్ లైనల్, దుండి ప్రభాకరరావు, గోసాల రాజేష్ కుమార్,భూలోక్, పిలుపు ప్రేమ్‌కుమార్, దాసరి అమ్ములు, ఏవీఎంఎస్ ప్రసాద్, నరసింహా రాజు, ముప్పాళ్ళ విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 02 సూర్య గ్రహణం మహాలయ అమావాస్య

- కాలభైరవునికి వార్షిక లక్ష రుద్రాక్షల పూజ
- ప్రజలు గ్రహ నియమాలు, శాంతి ప్రక్రియలు పాటించవలసిన అవసరం లేదు
- కాలభైరవ గురుస్వామి వెల్లడి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆర్యాపురం,గోదావరి తీరాన కొలువు తీరిన కాలభైరవ స్వామిక్షేత్రంలో అక్టోబర్ రెండవ తేదీన బుధవారం మహాలయ అమావాస్య, సర్వ ప్రీతి అమావాస్య సందర్భంగా కాలభైర వగురు సంస్థాన్ మఠం వ్యవస్థాప కులు,శ్రీ కాలభైరవ గురు స్వామిజీ ఆధ్వర్యంలో సర్వజనులకు, ఆయురా రోగ్య, అష్టైశ్వర్యములు కలగా లనే శుభ సంకల్పంతో స్వర్ణాకర్షణ కాలభైరవ స్వామి వారికి బుధవారం ఉదయం నాలుగున్నర గంటలకు లక్ష రుద్రాక్షలతో ప్రత్యేక పూజ, సుగంధ ద్రవ్యాలతో జలాభిషేకం,ఐదుగంటల ముప్పై నిమిషాలకు కాలభైరవ మహాచండీ హెూమం జరుగును. పూజ, అభిషేకం, హెూమం అనంతరం పూజించిన శక్తివంతమైన రుద్రాక్షలను సంవత్సరం అంతా ధనప్రసాదముతో పాటు భక్తులకు వితరణ జరుగును. ఉదయం. 10.30 ని.లకు భక్తులకు అన్నప్రసాద సేవ ప్రారంభమగును. సూర్యగ్రహణం 02వ అక్టోబర్ 2024 బుధవారం సంపూర్ణ సూర్యగ్రహణం అని కొన్ని మాధ్యమాల్లో ప్రచారం జరుగుతుంది. వాస్తవానికి 2024- 2025 క్రోధినామ సంవత్సరంలో ఎటువంటి గ్రహణములు లేవని మన పంచాంగ కర్తలు, పండితులు తెలియజేస్తున్నారు. భారతదేశంలో గ్రహణం ఏదీ కనిపించదు. భారతదేశంలో నివసించే ప్రజలు ఏ విధమైనటువంటి గ్రహ నియమాలు, శాంతి ప్రక్రియలు పాటించవలసిన అవసరం లేదు. పిల్లలకు, వృద్ధులకు మరియు గర్భిణీ స్త్రీలకు కూడా ఏ విధమైన సూతకం ఉండదు.. దక్షిణ అమెరికా ఖండంలోని చిలీ మరియు అర్జెంటీనా లోని చాలా ప్రాంతాలలో సూర్యగ్రహణం కనిపిస్తుంది . పాక్షిక సూర్యగ్రహణం ఉత్తర అమెరికాలోని కొన్ని దక్షిణ ప్రాంతాల నుండి, దక్షిణ అమెరికాలోని చాలా భాగం, పసిఫిక్ మహాసముద్రం, దక్షిణ అట్లాంటిక్ మహాసముద్రం మరియు అంటార్కిటికా నుండి కనిపిస్తుందని రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కాలభైరవ గురుస్వామి తెలియజేశారు.

## శిరోముండనం బాధిత కుటుంబాల పిల్లలకు
# కుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే మంజూరు చేయాలి






**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్ర పురం మండలం వెంకటాయపాలెం శిరోముండనం బాధిత కుటుంబాల పిల్లలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని కోరుతూ రామచంద్రాపురం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద దళిత ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో స్పందన అధికారులకు ఐక్యవేదిక నాయకులు వినతి పత్రం అందించడం జరిగింది. ముందుగా తాసిల్దార్ కార్యాలయం వద్ద దళిత బాధిత కుటుంబాల పిల్లలకు తక్షణమే కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ధర్నా చేసి నినాదాలు చేశారు. ఈ ధర్నా నీ ఉద్దేశించి దళిత ఐక్య పోరాట వేదిక కన్వీనర్ వేంటపల్లి భీమశంకరం,కో కన్వీనర్ చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2018 సంవత్సరం నుండి బాధిత కుటుంబాల పిల్లలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ,జిల్లా రెవెన్యూ ఉన్నత అధికారులకు ఆందోళన చేసి విన్నవిచ్చినప్పటికీ రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ దోషులకు కొమ్ముకాస్తూ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయకుండా జాప్యం చేస్తూ బాధ్యత కుటుంబాలకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాసిల్దార్ వారిని అడగగా ఆఫీసులో ఆర్ఐ లేరని ఎంక్వయిరీ చేసి కుల ధ్రువీకరణ పత్రాలు ఇస్తామని సంవత్సరాలు గడుపుతూ నిందితులను కాపాడుతూ తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత బాధిత కుటుంబాల పిల్లల చదువు నిమిత్తం కుల ధ్రువీకరణ పత్రం స్కూల్లో కళాశాలలో ప్రభుత్వ పథకాల నిమిత్తం క్యాస్ట్ సర్టిఫికెట్లు అందించకపోవడం వల్ల విద్యార్థులకు వచ్చే స్కాలర్షిప్ ఫీజులు సంక్షేమ పథకాలుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు కులా ధ్రువీకరణ పత్రాలు విషయంలో ఎంక్వయిరీ చేసి బాధిత కుటుంబాల పిల్లలకు సర్టిఫికెట్లు సమర్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో దళిత ఐక్య పోరాట వేదిక నాయకులు గొబ్బల శ్రీనివాసరావు,వెంటపల్లి రామ కృష్ణ, మేడిశెట్టి ఇజ్రాయిల్, చల్లపూడి పట్టాభి రామయ్య, తాతపూడి రాజు, చింత రాజారెడ్డి తదితరులు ఈ కార్య క్రమం పాల్గొన్నారు.

## రాజమండ్రి ఆర్.టి.సి కాంప్లెక్స్‌లో
# ఆదిత్య స్వచ్ఛత హి సేవా!





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీ.జీ (ఎం.వి.ఎ)కళాశాలల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు సోమవారం ఉదయం డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎ.పి.ఎస్.ఆర్టీసీ కాంప్లెక్స్ లో ప్లాస్టిక్ ని,సేకరణ,వ్యర్థ పదార్థాలను,చెత్తను తొలగించి పరిశుభ్రం చేశారు.స్వచ్ఛత హిసేవా కార్యక్రమంలో రాజమండ్రి బస్ కాంప్లెక్స్ డిపో మేనేజర్ షబ్నం, బి.జి.పి.కి.చెందిన మాజీ ఎం.ఎల్.సి సోము వీర్రాజు,బిజెపి జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, ఆదిత్య, రమేష్,జయదీప్ ఆధ్వర్యంలో క్రొత్తగా ఎం.సీ.ఏ.ప్రథమ సంవత్సరం విద్యార్థులు తొమ్మిది మంది వచ్చి పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో అది ఇచ్చే డిగ్రీ కళాశాలకు చెందిన మౌనిష్,వినయ్, అభి,విజయ్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు అందరూ కూడా ఆదిత్య యొక్క సేవలను స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో వారు ఎంతో చురుకుగా ప్రతిరోజు కార్యక్రమాలు చేస్తున్నారని తెలియజేస్తూ తమ అభినందనలు వ్యక్తం చేశారు. ఇటువంటి సంస్థల వల్లే విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నారని, రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో ఈ విధంగా పలు కార్యక్రమాలు జరగడం ముదావహం అని వాలంటీర్ లను మెచ్చుకుంటూ తెలిపారు. దీనికి నాయకత్వం వహించిన డాక్టర్ జీ.వీ.ఎస్. నాగేశ్వరరావు, డాక్టర్ బి హెచ్ వి. రమాదేవి, కె.మహేశ్వరి, పి.సాయి లను అభినందించారు. పలు కార్యక్రమాల్లో సమాజ సేవ చేస్తున్న ఎన్.ఎస్.ఎస్ పి.ఓలను ప్రిన్సిపల్ సిహెచ్ ఫణికుమార్ తదితర ప్రిన్సిపాల్స్ అభినందించారు. వాలంటీర్లను నాయకులు ప్రశంసించారు.

# 164 కొబ్బరికాయలు కొట్టిన టీడీపీ నేత దొండమూడి శ్రీహరి

- నారా భువనేశ్వరి సమక్షంలో నూకాలమ్మకు మొక్కుతీర్చుకున్న నేత





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్నికల్లో 164 సీట్లు గెలిచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో టీడీపీ నాయకుడు దొండమూడి శ్రీహరి కొంతమూరు నూకాలమ్మ గుడివద్ద 164 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావాలని ఎన్ని సీట్లు గెలిస్తే అన్ని కొబ్బరికాయలు కొడతానని టీడీపీ నాయకుడు దొండమూడి శ్రీహరి కొంతమూరులోని నూకాలమ్మ అమ్మ వారికి ఎన్నికలముందు మొక్కుకున్నారు. కూటమి 164 సీట్లతో చారిత్రక విజయం సాధించడంతో సోమవారం జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి సమక్షంలో ఆ మొక్కు తీర్చుకున్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరితో కలిసి విచ్చేసిన భువనేశ్వరికి దొండమూడి శ్రీహరి, కుటుంబ సభ్యులు,టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం నూకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత తొలి కొబ్బరికాయను నారా భువనేశ్వరి చేతులమీదుగా కొట్టించారు. దొండమూడి శ్రీహరి, ఇతర నాయకులు మిగతా కొబ్బరికాయలు కొట్టి మొక్కుతీర్చుకున్నారు. దొండమూడి శ్రీహరిలాంటి అంకితభావంకలిగిన నాయకులవల్లే టీడీపీ ఇంత బలంగా ఉందని భువనేశ్వరి అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకుడు,గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ,మాజీ డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, సుబ్రహ్మణ్యం స్వామి ఆలయ నిర్వాహకులు స్వామి, దొండమూడి ప్రసాద్,మారిశెట్టి ప్రసాద్,ఉండవల్లి బంగార్రాజు,శ్రీహరి కుటుంబ సభ్యులు, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యాపురం కో-ఆపరేటివ్ బ్యాంక్ మహాసభలో సభ్యులకు ఉచిత కానుక పంపిణి

- మంత్రి, రూరల్ ఎమ్మెల్యే, చైర్మన్ చేతుల మీదుగా అందజేత





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పేద ప్రజల బ్యాంక్ అని మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి పేర్కొన్నారు.ఎస్ కె వీటీ డిగ్రీ కాలేజీలో బ్యాంక్ 105వ సాధారణ మహాజన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ..బ్యాంకును మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని ఛైర్మన్ శంకర్రావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రాంబాబు, ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్లు పోలాకి పరమేష్,బుడ్డిగ రావు,ఏనుమల రంగబాబు,పడాల శ్రీనివాస్, యెర్రమోతుల ధర్మరాజు,పిల్లి శ్యామ్,చల్లా మురళి,తదితరులు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## విద్యుత్తు వైర్లు తొలగించాలని ఫిర్యాదు

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మా తాటాకు, బిల్డింగ్ఇల్లుపై విద్యుత్ వైర్లు వేసి వేరే వ్యక్తులకువిద్యుత్ ఇచ్చారని. మేము బిల్డింగ్ నిర్మాణం చేసుకోవడానికి అడ్డుగా ఉన్నాయని వి ద్యుత్ వైర్లు తొలగించాలని ఎలక్ట్రికల్ ఏఈఫిర్యాదు చేసిన తొలగించలేదని, సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగే స్పందన లో ముగ్గురు బాధితులు దరఖాస్తుదారులు ఫిర్యాదుచేశారు. బిల్డింగ్ నిర్మాణానికి విద్యుత్ వైర్లు అడ్డంగా ఉన్నాయని ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో భయాందోళనలతో ఉన్నామని ఇప్పటికైనా ఎలక్ట్రికల్ ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ వైర్లు తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.


# అల్లవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం

- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం లో 30 పడకల ఆసుపత్రి వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం గురించి సోమవారం జిల్లా కలెక్టర్ కు బాధితులు ఫిర్యాదు చేసారు. వివరాలులోకి వెళ్లగా అల్లవరం మండలం బెండమూరలంక గ్రామం కాపురస్థులు నార్ని వెంకటరమణ తండ్రి పేరు సత్యనారాయణ తల్లి ఆరోగ్యం సరిగా లేక ఆసుపత్రి లో డాక్టర్ కి చూపించటానికి అల్లవరం వెళ్లారు. హాస్పిటల్ సిబ్బంది చూసి ఈసీజీ తీయించమని చెప్పగా వెంకటరమణ ఈసీజీ తీయించాడు , కాని అక్కడ ఉన్న ల్యాబ్ సిబ్బంది సరిగా పట్టించుకోకపోవడం వలన ఈసీజీ ని తప్పుగా తీశారు. దాని వలన ఆయన తల్లి కి ఏమి లేదు అని చెప్పడం జరిగింది . వెంకటరమణ ప్రభుత్వ సిబ్బంది పై అనుమానం వచ్చి మరలా ప్రవేట్ ఆసుపత్రి లో డాక్టర్ ని సంప్రదించగా ప్రభుత్వ ఆసుపత్రి లో ఈసీజీ ని తప్పుడు డైరెక్షన్ లో మార్చి తీశారు అని చెప్పడం జరిగింది . అల్లవరం ఆసుపత్రి లో సిబ్బంది నిర్లక్ష్యం గా కనీసం గౌరవం ఇవ్వకుండా మర్యాద లేకుండా బాధ్యత లేకుండా చూస్తున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేసాడు . ఆసుపత్రి పరిసరాలు కూడా సరిగా ఉంచట్లేదని .సిబ్బంది అంతా నిర్లక్షంగా ఉన్నారని , కనీసం అందుబాటులో ఉన్న వైద్యం కూడా చేయకుండా అమలాపురం ఏరియా ఆసుపత్రికి వెళ్ళమని పంపించి వేస్తున్నారని బాధితుడు తెలిపారు . జిల్లా కలెక్టర్ ఈ ఆసుపత్రి సిబ్బంది పై విచారణ చేసి చర్యలు తీసుకొని ప్రజలకు సరైనా వైద్యం అందించేలా చూడాలని బాధితుడు ప్రజలు కోరుచున్నారు.

## ప్రాయశ్చిత్త దీక్షలకు 108 కలశాలతో నరసన్నకు ప్రత్యేక పూజలు : బత్తుల





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదములు జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్తంగా జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ చేపట్టిన దీక్షలో భాగంగా 108 కలశాలతో కోరుకొండ నరసన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయం నుండి మంగళ వాయిద్యాల నడుమ 108 కలశాలతో గోవింద నామస్మరణలతో ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా నరసన్న ఆలయం వరకు భక్తులు పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళలు గోవింద నామస్మరణతో కోరిన కోర్కెలు తీర్చే కోరుకొండ నరసన్న 610 కొండ మెట్లకు పసుపు కుంకుమలు రాసి అశేష భక్తులతో బత్తుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేసిన అపచారాన్ని రూపిమాపి, యావత్ హిందూ భక్తుల మనోవేదన చల్లార్చడానికి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా గత మూడు రోజుల నుండి పెద్ద ఎత్తున క్రతువులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్డీఏ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధి పనులు వేగవంతం చేయాలి : ఎంపీపీ వెంకటరమణ



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి కూలీల సంఖ్య గణనీయంగా పెంచాలని రాయవరం ఎంపీపీ నౌడు వెంకటరమణ సూచించారు. సోమవారం మండల కేంద్రం రాయవరం గ్రామంలో చేపట్టిన ఉపాధి పనులను కూటమి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి గ్రామ పరిధిలో ఉపాధి హామీ పథకం పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో ఉదయం నుంచే పనులు ప్రారంభించాలని సూచించారు. వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు వుండవిల్లి రాంబాబు, జనసేన సీనియర్ నాయకులు దేవిశెట్టి కోటేశ్వరరావు(చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు జూనియర్ రెడ్ క్రాస్ విద్యార్థుల విరాళం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం రాజమహేంద్రవరం లోని ఎస్ కె వి టి ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ రెడ్ క్రాస్ విద్యార్థులు పన్నెండు వేల రూపాయలు విరాళంగా సేకరించారు. ఈ మొత్తాన్ని జాయింట్ కలెక్టర్ వారి సూచనల మేరకు సోమవారం జాయింట్ డైరెక్టర్ మరియు చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎల్. అప్పలకొండకు జిల్లా కలెక్టరేట్ లోని సిపిఓ కార్యాలయంలో రెడ్ క్రాస్ జిల్లా మానేజ్మెంట్ కమిటీ సభ్యులు గొట్టిముక్కల అనంత రావు అందజేశారు. ఈ సందర్భంగా జెడి అప్పలకొండ మాట్లాడుతూ జూనియర్ రెడ్ క్రాస్ విద్యార్థులు చిన్నవయసు లోనే వరద బాధితులకు విరాళాలు సేకరించడం అభినందనీయం అన్నారు.

## ఘనంగా కడియంలో దీపారాధన గోదావరి హారతి

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు



**కడియం, విశ్వం వాయిస్ న్యూస్:** కడియం జనసేన గ్రామ కమిటీ ఆధ్వర్యంలో దీపారాధన గోదావరి హారతి గోమాతకు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. కడియం మండల తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అపచారానికి గడిచిన జగన్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రభుత్వం వెంటనే గత ప్రభుత్వంలో చేసిన అన్ని రకాల అపచారాలకి దుర్మార్గాలకి సంబంధించిన వ్యక్తులను గుర్తించి తగిన శిక్ష విధించాలని హిందువుల మనోభావాలను దెబ్బతీసేలాగా ప్రవర్తించే ఎలాంటి వ్యక్తులనైనా ఉపేక్షించరాదని ఎవరి మతాల మనోభావాలు వారికి ఉంటాయని ఎదుటివారి మనోభావాల్ని కించపరిచే వ్యాఖ్యలు చేయరాదని పేర్కొన్నారు. కడియం దేవీ సెంటర్ మేడూరి కాలువ రేవులో జరిగినా ఈ కార్యక్రమానికి మండల నాయకు లు, కార్య కర్తలు, సాయిబాబా ఆలయ కమిటీసభ్యులు, మహి ళలు భవాని దీక్ష దారులు, స్వాములు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార మాసోత్సవాలు

- తల్లిదండ్రుల నుండి ఆరోగ్య పోషణను పరిశుభ్రతను జీవనశైలిగా అలవర్చుకోవాలి
- ఎమ్ పి హరీష్ మధుర్





**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురం సెప్టెంబర్ 30: ప్రతి ఒక్కరూ చిన్ననాటి నుండే తల్లిదండ్రుల నుండి ఆరోగ్య పోషణను పరిశుభ్రతను జీవనశైలిగా అలవర్చుకుని ఆరోగ్య వంతమైన జీవనాన్ని గడపాలని స్థానిక పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు జిల్లా స్థాయిలో పౌష్టికాహార మాసోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం పౌష్టికాహార లోపం వల్ల మాతా, శిశు మరణాలు, బరువు తక్కువ పిల్లలు జన్మించ డంతోపాటుగా ఆరేళ్ల లోపు చిన్నారులలో ఎదు గుదల సరిగా ఉండడం లేదన్న నేపథ్యంలో సెప్టెంబర్ మాసంలో పౌష్టికాహారమాసో త్సవాలు నిర్వ హించడం జరుగుతుం దన్నారు. మహిళలు, కిశోర బాలికలలో రక్తహీనత సమస్య వెంటాడుతూనే ఉందని వీటి నివారణకు కేంద్ర ప్రభుత్వం జాతీయ పౌష్టికాహార మిషన్ ను ప్రారంభించిందన్నారు. ఏటా సెప్టెంబరులో పౌష్టికాహార మాసోత్స వాన్ని నిర్వహిస్తూ, అంగన్ వాడీ కేంద్రాలు ద్వారా పౌష్టికాహార ప్రాధాన్యం, పోషకార లోపాల నివారణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, గర్భవతు లు, బాలింతలు తీసుకో వలసిన జాగ్రత్తలపై కు టుంబ సభ్యులకు సైతం అవగాహన కల్పిస్తున్నా రన్నారు. పోషణ్ అభి యాన్ ద్వారా భావిభార త పౌరులైన ఆరేళ్లలోపు చిన్నారులు,గర్భవతులు, బాలింతలలో పోషకాహార లోపం సమస్యను తగ్గిం చడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమన్నారు. ఇందుకు గాను ప్రతి 6 నెలలకోసారి పౌష్టికాహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్ర మా లు నిర్వహిస్తోందని ఇందులో భాగంగా సెప్టెంబరులో ప్రతిరోజు ఒక్కో అంశంపై అంగన వాడీ కార్యకర్తలు, సూప ర్వైజర్లు, సీడీపీవోలు అవగాహన ర్యాలీలు, సమీక్షలు, గృహ దర్శనా లు నిర్వహించి వాటిని ఫొటోలతో సహా కేంద్ర ప్రభుత్వ వెబ్సైట్లో పొందు పరుస్తున్నారన్నారు. జా తీయ పోషణ మాసంగా నిర్వహించనున్న మహి ళా,శిశు అభివృద్ధి మంత్రి త్వ శాఖ పోషకాహారం అధికంగా ఉందనీ. విద్యా వంతులైన , సాధికారత కలిగిన భారతదేశం ఇతి వృత్తంతో పోషకాహార ప్రాముఖ్యతపై అవగా హన కల్పించడానికి గర్భిణీలు, బాలింతల్లో పోషకాహార విలువలు పెంచేందుకు ప్రభుత్వం పోషణ్ అభియాన్ కార్య క్రమానికి అత్యధిక ప్రాధా న్యత ఇచ్చిందన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పుట్ట బోయే బిడ్డ ఆరోగ్యం గా జన్మిస్తారన్నారన్నారు. రోజూ ఆహారంలో చిరు ధాన్యాలను తప్పక తీసు కోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలున్న పౌష్టికాహా రం క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చు నన్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందించా లన్నారు. బరువు తక్కు వగా ఉన్న పిల్లలను గుర్తించి అవసరమైన చికిత్సలు అందించి బాలామృతం ప్లస్ సరఫరా చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 7 ఐసీడీఎస్ ప్రాజెక్టులు, అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార మాసోత్స వాలు పోషక లోపాలను సవరించడానికి ఆహార పోషణ్ పథకం కింద చర్యలు అమలు జరిగాయన్నారు. పోషణ్ అభియాన్, అంగన్వాడీ సేవల పథకం, కౌమార బాలికల కోసం అమలు జరుగుతున్న కార్యక్ర మాలను అంగన్వాడీ, పోషణ్ కింద ఆరోగ్యం, ఆరోగ్య సంరక్షణ, రోగని రోధక శక్తిని పెంపొందించే పద్ధతులు అమలు చేయ డానికి అర్హులైన ప్రతి ఒక్క రికీ ప్రయోజనం కలిగేలా ప్రభుత్వం కృషి చేస్తోంద న్నారు. సెప్టెంబర్ 2024 అంతటా 7వ జాతీయ పోషణ మాసంగా మహి ళా, శిశు అభివృద్ధి శాఖ నిర్వహించిందన్నారు. జీవిత-చక్ర విధానం ద్వా రా పోషకాహార లోపాన్ని సమగ్రంగా పరిష్కరించ డం లక్ష్యంగా ఈ ఏడాది మిషన్ పోషణ్ కార్యక్ర మం జరుగుతుందన్నా రు. పోషణ్ మాస ఉత్స వాలు మార్చి 6, 2018 న ప్రారంభించడం జరిగిం దని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషా%శీ%తి తెలిపారు. 7వ రాష్ట్రీయ పోషణ మా కార్యక్రమ%శీ% యొక్క ముఖ్య ఉద్దేశం పోషకాహార అవగాహన ను ప్రోత్సహించడానికి ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్మించడానికి దేశవ్యా ప్తంగా ప్రచారం చేయటం జరుగుతుందన్నారు. పోషణ కార్యక్రమాల్లో భాగంగా 1726 అంగ న్వాడీ కేంద్రాలలో సీమం తాలు, అన్నప్రాసనాలు, జాయింట్ హోం విజిట్లు మొదలగు వివిధ కార్య క్రమాలు క్యాలెండర్ ప్రకారం నిర్వహించడం జరిగిందన్నారు. పోషణ్ మాస ఉత్సవాల్లో భాగం గా ఆడపిల్లలను చదివిం చు రక్షించు, ఆరోగ్య పోష ణ పట్ల అవగాహన కార్య క్రమాలు విస్తృత స్థాయి లో నెల అంతా నిర్వహిం చడం జరిగిందన్నారు. ఐసిడిఎస్ కార్యకర్తలచే తల్లిపాలు, కాంప్లిమెంటరీ ఫీడింగ్ పై అవగాహన కల్పించటం జరిగిందన్నా రు. పోషణ మా 2024 యొక్క ఉద్దేశం"ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం ప్రారంభం నుండే సరైన పోషణ ఉండాలన్నదే నన్నారు. పోషకాహార లోపం లేని దేశం నిర్మిం చడం, తల్లి పాలు యొక్క ప్రాముఖ్యతను వివరిం చడం, కౌమార దశకు పోషకాహారం ప్రాముఖ్య తను వివరించడం రక్త హీనత నివారణకు తీసుకోవలసిన జాగ్రత్త లు, పౌష్టికాహారపై అవగాహన, సురక్షితమైన ఆరోగ్యకరమైన ఆహారం పై అవగాహన పారిశు ద్ధ్యం పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత పోషకాహార విద్య అవగాహన పెంపొం దించడం జరిగిందన్నారు. ఐసిడిఎస్ పిడి ఎం ఝా న్సీ రాణి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అంగన్వా డీ కేంద్రాలలో 82,747 మంది లబ్ధి పొందుతు న్నారని వీరిలో 8,337 మంది బాలింతలు, 7922 మంది గర్భిణీలు, 0 నుండి ఆరు సంవత్స రాల లోపు చిన్నారులు 7,397 మంది, 6 నెలల నుండి మూడు సంవత్సరాల లోపు చిన్నారులు 40, 304 మంది, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలు వయసు గల ప్రీ స్కూల్ చిన్నా రులు 18, 787 మంది ఉన్నారన్నారు. గర్భవతు లకు నెలకు మూడు కిలోలు బియ్యం, కిలో కందిపప్పు, అర లీటర్ పామాయిల్, 25 కోడిగు డ్లు, ఐదు లీటర్ల పాలు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు రోజుకు 75 గ్రాములు బియ్యం, 15 గ్రాములు కందిపప్పు, ఐదు గ్రాములు ఆయిల్, ఒక కోడిగుడ్డు, 100మిల్లీ లీటర్లు పాలు ఇచ్చినట్లు తెలిపారు. బాల సంజీ విని కిట్లులో రాగి పిండి, అటుకులు, బెల్లం, వేరుశెనగ చిక్కిలు, రెండు ఖర్జూరం అందిస్తున్నట్లు తెలిపారు. ఎంపీ మరియు జాయింట్ కలెక్టర్ సామూహిక సీమంతాలు 30 మంది గర్భిణీలతో నిర్వహిం చారు. పౌష్టికాహార ఎగ్జిబిషన్ను, ప్రదర్శన చార్టులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, డాక్టర్ యేసు, ఏపిఎం ఎంవీఎల్ కుమారి, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పథకాన్ని
# వెంటనే అమలుపరచాలి




**నూజివీడు టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక నూజివీడు పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలికల కళాశాల ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నటువంటి ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినిలకు కూడా మధ్యాహ్న భోజనం పథకాన్ని వెంటనే అమలుపరచాలని ఈ సందర్భంగా కోరారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు అందరూ కూడా మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చి విద్యను అభ్యసిస్తున్నారు కావున అలాంటి విద్యార్థుల గురించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచించి చర్చించి నిర్ణయం తీసుకోవాలని విద్యార్థుల పక్షాన ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా కన్వీనర్ శివకుమార్ , నాయకులు లాగు ఆకాష్ , లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాల గోడపత్రిక



**గుడ్లవల్లేరు, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రసిద్ధి చెందిన వేమవరం శ్రీ కొండాలమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మవారి దేవస్థానంలో అక్టోబర్ 3వ తేదీ నుంచి జరగనున్న శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాల ప్రచార గోడపత్రికలను గుడివాడ రాజేందర్ నగర్ లోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ఉదయం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు వాసే మురళి, దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన రావు, పెద్దు వీరభద్రరావు, చాత్రగడ్డ రవి, దేవస్థాన వేద పండితులు, దేవాదాయ శాఖ ఈవో, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంబాజీపేట మండల మాలమహానాడు నూతన కార్యవర్గం ఎన్నిక



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** అంబాజీపేట మండలంలోని 16 గ్రామాల దళిత నాయకులు, యువకులు ఎకగ్రీవంగా సోమవారం ఎన్నుకోవడం జరిగింది. అంబాజీపేటలో జయంతి నగర్ ఎదురుగా వ్యవసాయ క్షేత్రంలో జరిగిన మాలమహానాడు మండల సమా వేశంలో మండల మాల మహానాడు అధ్యక్షులుగా నాగవరపు నాగరాజు, ఉపాధ్యక్షులుగా నెల్లి వెంకటరమణ, సెక్రె టరీగా నాగబాతుల సుధాకర్, జాయింట్ సెక్రెట్రగా బీర సురేష్, కోశాధికారిగా కోట హనుంతురావు, మెంబెర్గా గోసంగి కుమారస్వామిలను ఎన్నుకున్నా రు. ఈ సమావేశంలో నూకపేయి చిన్న, గోసంగి సత్యనారాయణ,జల్లి బాలరాజు, మైలే అందరావు,ముత్తబత్తుల ప్రశాంత్, నెల్లి ఎడుకొండలు, చిన్నం బాలయోగి, కోట సత్తిబాబు,గోగి శ్రీరామ్మూర్తి, నక్కా భాస్కర్, మట్టా వెంకటేశ్వర్రావు, సత్యానందం,వడలి కృష్ణ మూర్తి,కొల్లి శ్రీను,నెల్లి ప్రసాద్, కోట గోపి, బుచ్చిబాబు,పులిదిండి పండు, నాగవరపు అన్నవరం, ఎడుకొండలు, చింతపల్లి వెంకయస్వర్రావు, గోసంగి శేఖర్,జయ బాబు, కోట విజయరాజు, కుసుమ శ్రీనివాసరావు,వర్మ,భాస్కర్ రావు,గంటి శ్రీను,అధిక సంఖ్యలో దళిత నాయకులు, యువకులు పాల్గొన్నారు. నూతన కార్య వర్గానికి పూలమాలలతో, సాలువాలతో ఘనంగా సన్మానించారు .

## ఆరోగ్యవంతమైన శిశువుల జననం కోసం
# గర్భిణులు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలి



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని మాచవరం అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ ఎం.పెర్సీ పేర్కొన్నా రు. సోమవారం రోజున రాయవరం మండలం కూర్మాపురం గ్రామంలో మండపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఏ.గజలక్ష్మి ఆధ్వర్యంలో చెల్లూరు సెక్టార్ సూపర్వైజర్ ఎం. పెర్సీ పర్యవేక్షణలో గ్రామ తెదేపా నాయకులు సహకారంతో గ్రామపంచాయతీ ఆవరణలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షుడు గుణ్ణం పనసయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ గర్భిణీలను ఉద్దే శించి మాట్లాడుతూ ఆరోగ్యవంత మైన శిశువుల జననం కోసం గర్భిణులు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాల న్నారు. గర్భిణీలు, పిల్లలకు ఏవిధమైన పౌష్టికాహారం పెట్టాలనే విషయాలను ఆమె వివరించారు.ప్రతీ గర్భిణులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని పొందుతూ ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని అన్నారు. ముందుగా ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యూట్రిషన్ స్టాల్స్ను గ్రామ నాయకులు పరిశీలించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు తెదేపా పార్టీ నాయకులు సహకారంతో సామూహిక సీమంతాలు నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుణం పనసయ్య (చంటి) తో పాటు ముత్యాల చంద్రశేఖర జానకి రామన్, గొడితి సత్య సాయి సుధాకర్, మతుకుమిల్లి ఉదయ భాస్కరరావు చౌదరి, గుణ్ణం సుబ్ర హ్మణ్యం, గండి ప్రకాశరావు, మందపల్లి చిన్నసత్యనారాయణ, వర్షాల సత్యనారా యణ, తవిటికి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ జి.సత్యకుమారి, గ్రామ మహిళా సంర క్షకురాలు కాదా నవీన, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగ న్వాడీలు, ఆశావర్కర్లు, గర్భిణీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు సహకారంతో సీమంతాలు నిర్వహించిన వారికి సూపర్వైజర్ ఎం.ఫెర్సి, అంగన్వాడీలు, గర్భిణీ స్త్రీలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైకాపా సీనియర్ నాయకులు
# రాయుడు శ్రీనివాసరావు మృతి తీరని లోటు



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** వైకాపా సీనియర్ నాయకులు రాయుడు శ్రీనివాసరావు మృతి తీరని లోటు అని వైకాపా మండల అధ్యక్షులు విత్తనాల ఇంద్ర శేఖర్ అన్నారు. నందం పూడి గ్రామంలో వై యెస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయుడు శ్రీనివాసరావు గుండెపోటుతో అకాల మృతికి చింతిస్తూ వారి పార్థివ దేహానికి మంగళవారం వైకాపా నాయకులు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తమ ప్రగా ఢ సంతాపాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు విత్తనాల ఇంద్రశేఖర్, మాజీ సొసై టీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్ ,గ్రామ శాఖ అధ్యక్షులు గోసంగి బాబు లు, పెచ్చెట్టి రాంబాబు,పితాని రమణ, కుడుపూడి సతీష్, పెచ్చేట్టి వీరస్వామి, పెచ్చేట్టి సత్యనారాయణ, పితాని త్రిమూ ర్తులు,పెచ్చేట్టి అర్జునరావు పెచ్చెట్టి రమేష్. పితాని వీరస్వామి , సంసాని శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 1వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీలో
# నాయకులు అందరూ పాల్గొనాలి

రాజానగరం తెదేపా ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** అక్టోబర్ 1వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్ర మంలో నాయకులు అందరూ సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలని. మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు/ డివిజన్, వార్డు అధ్యక్షులు / క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు/ అబ్జర్వర్ ఇతర అన్ని పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలని తెదేపా ఇన్చార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి కోరారు. నియోజకవర్గంలోని అన్ని ఏరియాలలో కవర్ అయ్యే విధంగా లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసి (టెస్ట్ మోనియల్స్) సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని, నాయకులు కార్యకర్తలుకూడా సహకరించాలని మనవి చేశారు.అక్టోబర్ 1వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీలో నాయకులు అందరూ పాల్గొనాలి.

## రాజానగరం తెదేపా ఇంచార్జ్ మరియు
## రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** అక్టోబర్ 1వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నాయకులు అందరూ సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలని. మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు/ డివిజన్, వార్డు అధ్యక్షులు / క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు/ అబ్జర్వర్ ఇతర అన్ని పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలని తెదేపా ఇన్చార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి కోరారు. నియోజకవర్గంలోని అన్ని ఏరియాలలో కవర్ అయ్యే విధంగా లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసి (టెస్ట్ మోనియల్స్) సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని, నాయకులు కార్యకర్తలుకూడా సహకరించాలని మనవి చేశారు.

# నలుగురు జూదరులు అరెస్టు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధి కత్తిపూడి శివారులో సోమవారం జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. వారి నుంచి రూ.4,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. వారు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు స్టేషన్ ఎస్సై కిషోర్ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీరంగపట్నంలో ఫ్లెక్సీ వివాదం

- ఇది వర్గాల పై కేసు నమోదు - సీఐ సత్య కిషోర్



**కోరుకొండ, విశ్వం వాయస్ న్యూస్:** మండలంలోని శ్రీరంగపట్నం గ్రామంలో వైయస్సార్సీపి ఎన్డీఏ రెండు వర్గాల మధ్య జరిగిన వివాదం చిలికి చిలికి గాలి వానలా మారి రెండు వర్గాలపై కేసుల నమోదుకు దారితీసింది. సోమవారం రెండు వర్గాలను కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్, ఎస్ఐ శ్యామ్ సుందర్ తదితరులు రెండు వర్గాలకు ఎంత నచ్చచెప్పిన పరిష్కార మార్గానికి రాకపోవడంతో ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు రెండు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం వైయస్సార్సీపి కి చెందిన ఫ్లెక్సీ బోర్డుపై ప్రస్తుత శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణకు అభినందన తెలియజేస్తూ ఎన్డీఏ నాయకులు ఫ్లెక్సీ పెట్టారు. దీనిని వైసిపి నాయకులు తొలగించమని చెప్పగా ఒక నాలుగు రోజుల్లో తీసేస్తామని సర్ది చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. అయితే మూడు మాసాలు కావస్తున్న నేటికీ ఆ ఫ్లెక్సీని తొలగించకపోవడంతో సోమవారం సాయంత్రం పలువురు వైసిపి నాయకులు దాన్ని తొలగించడానికి ప్రయత్నించగా వైసిపి,ఎన్డిఏ నాయకుల మధ్య వివాదం నెలకొందన్నారు. పోలీస్ బందోబస్తు నడుమ ఇది వర్గానికి నచ్చచెప్పిన పరిష్కార మార్గాన్ని కాకపోవడంతో ఈ వర్గాల ఫిర్యాదు మేరకు ఇరువర్గాలపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నమన్నారు.

## కిడ్నీ బాధితునికి రూ. 50 వేలు ఆర్థిక సాయం

**చల్లపల్లి (కృష్ణా), విశ్వం వాయిస్ న్యూస్:** చల్లపల్లికి చెందిన అబ్దుల్ సుభాన్‌కు రెండు కిడ్నీలు పాడైపోయి చికిత్స పొందుతున్న విషయాన్ని తన తండ్రి మహమ్మద్ ఇలియాస్ ద్వారా తెలుసుకున్న చల్లపల్లి వాసి హైదరాబాదు లో స్థిరపడిన మహమ్మద్ ఎహియా రూ.50 వేలు ఆర్థిక సహాయం తండ్రి ఇలియాస్ చేతుల మీదుగా సోమవారం అందించారు.

# ఒకే వరలో రెండు కత్తులు!



ఒకే వరలో రెండు కత్తులు ఇమడ్చడం ఎలా? అలా చేస్తే తేడాలొచ్చేందుకు ఆస్కారం ఉంది. కానీ ఎలాంటి తేడా లేకుండా సూపర్ హిట్లు కొడుతూనే జాతీయ అవార్డులు అందుకునే సినిమాలు తీస్తున్నారు జ్యోతిక- సూర్య జంట. 2డి ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ స్థాపించి అభిరుచి ఉన్న సినిమాలను నిర్మిస్తున్న జంటగా వీరు పాపులరవుతున్నారు. ఇంతకు ముందు సురరై పొట్రు (ఆకాశం నీ హద్దురా- తెలుగులో) లాంటి బ్లాక్ బస్టర్ ని తెరకెక్కించారు. ఈ సినిమాకి జాతీయ అవార్డులు రావడం ఒకెత్తు. ఉత్తమ సినిమా- ఉత్తమ నటుడు-ఉత్తమ నటి పురస్కారాలను గెలుచుకుంది ఈ చిత్రం. ఇక ఇదే బ్యానర్ నుంచి ఆల్మోస్ట్ ఆస్కార్ రేసులో నామినేషన్ కి పంపిన జై భీమ్ లాంటి చిత్రం కూడా తెరకెక్కింది. జై భీమ్ బ్లాక్ బస్టర్ చిత్రం. నిజానికి ఎనిమిదేళ్ల విరామం తర్వాత జ్యోతిక 36 వయధినిలేతో తిరిగి నటనలోకి వచ్చింది. 2డి ఎంటర్ టైన్ మెంట్ లో రూపొందించిన ఈ సినిమా ఇన్ స్టంట్ హిట్. ఆ తర్వాత దశాబ్ద కాలంగా సూర్య - జ్యోతిక పలు విజయవంతమైన చిత్రాలను నిర్మించారు. ఇటీవలే ఈ బ్యానర్ నుంచి విడుదలైన సత్యం సుందరం కూడా బలమైన ఎమోషన్స్ ఉన్న సినిమాగా మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. దేవర లాంటి భారీ చిత్రంతో పోటీపడుతూ విడుదలైన ఈ సినిమాకి థియేటర్లలో ఆదరణ దక్కుతోందని సమాచారం. %ూశ్రీంశీ =ముం% - 'మా' సొంత బిల్డింగ్ పై అద్భుతమైన ప్రకటన! అయితే దశాబ్ద కాలం పాటు కలిసి నటించిన ఈ జంట, మరో దశాబ్ద కాలంగా కలిసి సినిమాలు నిర్మిస్తున్నారు. వీరు మంచి అభిరుచితో తెస్తున్న సినిమాలు ప్రజలకు గొప్ప వినోదం పంచుతున్నాయి. సూపర్ హిట్ లు ఒక వైపు.. అవార్డులు రివార్డులు మరోవైపు.. ఒకే వరలో బాగా ఒదిగాయంటే ఈ జంట అభిరుచి ప్రధాన కారణం. జ్యోతిక- సూర్య దంపతులు కోలీవుడ్ ఆదర్శ జంటగా తమ పిల్లలను గొప్ప స్థాయిలకు ఎదిగేందుకు సాకుతూనే, నటులుగా, నిర్మాతలుగా మంచి పేరు తెచ్చుకుంటున్న వైనం ఔత్సాహిక ఫిలిమేకర్స్, నటీనటులు అందరికీ స్ఫూర్తి.

క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కెరియర్ స్టార్ట్ చేసిన తెలుగమ్మాయి రీతు వర్మ 'నా రాకుమారుడు' మూవీతో హీరోయిన్ గా మారింది. తరువాత 'పెళ్లి చూపులు' సినిమాతో హీరోయిన్ గా కమర్షియల్ బ్రేక్

సినీ వాయిస్ CINEMA

## మహారాణిగా రీతు వర్మ.. స్వాగ్ చూపిస్తుందా?



అందుకుంది. అప్పటి నుంచి ఈ బ్యూటీ రెగ్యులర్ గా మూవీస్ చేస్తూ వస్తోంది. తెలుగుతో పాటు, తమిళ్, మలయాళీ భాషలలో కూడా రీతు వర్మ హీరోయిన్ గా రానిస్తోంది. అయితే ఆమె తెలుగులోనే ఎక్కువ సినిమాలు చేసింది. గ్లామర్ రోల్స్ చేయకపోయిన కూడా రీతు వర్మ హీరోయిన్ గా తనదైన ముద్ర వేసుకుంది. ఆమె చివరిగా గత ఏడాది 'మార్క్ ఆంటోనీ' సినిమాలో విశాల్ కి జోడీగా నటించింది. తెలుగులో చిన్న హీరోల నుంచి మీడియం రేంజ్ స్టార్స్ వరకు అందరితో రీతు వర్మ మూవీస్ చేస్తోంది. శర్వానంద్, నాని, నాగశౌర్య లాంటి స్టార్స్ తో కూడా జతకట్టింది. ఇదిలా ఉంటే ఆమె శ్రీవిష్ణుకి జోడిగా నటించిన 'స్వాగ్' మూవీ అక్టోబర్ 4న ఈ మూవీ రిలీజ్ కాబోతోంది. హసత్ గోలీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ డిఫరెంట్ కాన్సెప్ట్ తో రెండు టైం లైన్స్ లో ఉండబోతోంది. ఈ సినిమాలో రీతు వర్మ రెండు వేరియేషన్స్ ఉన్న క్యారెక్టర్ లో నటిస్తోంది. అందులో స్త్రీస్వామ్య పాలన చేసే వింజామర వంశ మహారాణి రుక్మిణీ దేవి పాత్ర ఒకటి. పురుషాధిక్యంపై ధిక్కార స్వరం వినిపించే క్యారెక్టరైజేషన్ తో రీతు వర్మ పాత్ర ఉండబోతోందని తెలుస్తోంది. ఆమె కెరియర్ లో చేస్తోన్న చాలా బలమైన క్యారెక్టర్స్ లలో ఇది ఒకటనే మాట వినిపిస్తోంది. స్వాగ్ మూవీలో రీతు వర్మ క్యారెక్టర్ హైలైట్ అవుతుందని మేకర్స్ చెబుతున్నారు. కెరియర్ లో ఫస్ట్ టైం పెర్ఫార్మెన్స్, వేరియేషన్ కి స్కోప్ ఉన్న పాత్రని స్వాగ్ చిత్రంలో చేస్తున్నట్లు చెప్పింది. ఈ మూవీ సక్సెస్ అయితే కచ్చితంగా సౌత్ లో ఆమె ఇమేజ్ అమాంతం పెరిగిపోతుందని సినీ విశ్లేషకులు అంటున్నారు. అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్ గా 'స్వాగ్' సినిమాని తెరకెక్కించారు. వింజామర మహారాణిగా రీతు వర్మ పెర్ఫార్మెన్స్ ఈ చిత్రంలో ఉంటుందనే ఆసక్తి అందరిలో నెలకొని ఉంది. ఇదిలా ఉంటే రీతువర్మ 'మోడ్రన్ లవ్ హైదరాబాద్', 'మోడ్రన్ లవ్ చెన్నై' సిరీస్ లతో డిజిటల్ ఆడియన్స్ కి కూడా చేరువ అయ్యింది. ప్రస్తుతం హాట్ స్టార్ ఒరిజినల్ వెబ్ సిరీస్ లో కూడా రీతు వర్మ నటిస్తోందని టాక్ వినిపిస్తోంది. అలాగే తెలుగు తమిళ్ భాషలలో కొన్ని సినిమాలు డిస్కషన్ దశలో ఉన్నట్లు తెలుస్తోంది.

## టాప్ యాంగిల్ లో 'చిరుత' పిల్ల చిచ్చర పిడుగు!



హాట్ బ్యూటీ నేహా శర్మ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు ఇన్ స్టాకి ఎక్కిం దంటే? అక్కడ మంటలు తథ్యం. సామాజిక మాధ్యమాల వెల్లువలో అమ్మడి విలాపం యువతలో చర్చ కొస్తుంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో యువతలో మంటలు పుట్టిస్తుంది. రేర్ గా సోదరి ఐశా శర్మని సైతం సీన్ లోకి తెచ్చి డబుల్..ట్రిపుల్ కిక్కిస్తుంది. ఇది నేహా కి మాత్రమే తెలిసిన టెక్నిక్. చేతిలో సినిమాలు లేకపోయినా జనాల్లో ఎలా హైలైట్ అవ్వాలో అవుతూ..తనదైన మార్క్ వేస్తుంది. తాజాగా అమ్మడు సెగలు పుట్టించే మరో సెల్ఫీతో ఇన్ స్టాలోకి వచ్చే సింది. ఇదిగో ఇక్కడిలా టాప్ యాంగిల్ లో చెలరేగింది. బ్లాక్ కలర్ బ్లౌజ్ లో అందాల దాడి చేసింది. బాటమ్లో కాంబినేషన్ వైట్ కలర్ ప్యాంట్ లో మురిపించింది. అమ్మడు టాప్ టూ బాటమ్ ఇచ్చిన ఎలివేషన్ మామూలుగా లేదు. క్లోజప్ షాట్ లో అదరగొట్టింది. మరో పిక్ లో కాఫీ కప్ తో అలరించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి. కుర్రకారు హాట్ కామెంట్లతో విరుచుకు పడతున్నారు. ఇంత వరకూ బాగానే ఉంది నేహా! మరి కెరీర్ సంగతేంటి అంటే? అమ్మడు ఇంకా ఆ హైట్స్ ని అందుకోలేదనే చెప్పాలి. టాలీవుడ్ లోచిరుతతో లాంచ్ అయినా అమ్మడు ఆ తర్వాత అదే వేగాన్ని కొనసాగించలేకపోయింది. కొన్ని సినిమాల్లో నటించి నిష్క్రమించాల్సి వచ్చింది. అటుపై బాలీవుడ్ లో స్థిరపడింది. అక్కడ సినిమాలు చేస్తూ కొన్నాళ్ల పాటు బిజీ నటిగా మారింది. కానీ వైఫల్యాలు స్టార్ హీరోయిన్ల జాబితాలో చేర్చలేకపోయాయి.

## అంగరంగ వైభవంగా వాసవి ఇంటర్నేషనల్ రీకాన్ కార్యక్రమం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వాసవి ఇంటర్నేషనల్ లో భాగమైన వి215ఎ డిస్ట్రిక్ట్ రీజియన్ 2 రీజనల్ చైర్మన్ చందోలు చంద్రగుప్త చందూస్ రీకాన్ కార్యక్రమం 500 మందితో అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంట ర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ వాసవియన్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ శ్రేయోభిలాషి వేదా





మధుసూదన్ మాట్లాడుతూ రీకాన్ అనగా ఈ సంవ త్సరం ఎన్నో సేవా కార్య క్రమాలు చేసిన క్లబ్ ప్రెసి డెంట్, సెక్రటరీ, ట్రెజరర్లను గుర్తించి వారికి చక్కని అవార్డులు ఇచ్చి, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే విధంగా ప్రోత్సహించడం అని తెలియచేశారు. చందూస్ రీకాన్ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ చంద్రగుప్త ప్రతి క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్లకు అవార్డులు అందించడం అద్భుతంగాఉందన్నారు. కీనోట్ స్పీకర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వాసవియన్ విద్యాసంకల్ప స్టార్ శ్రేయోభిలాషి బోడా సాయి సూర్య ప్రకాష్, చందూస్ రీకాన్ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వివిఎన్ డైమండ్ స్టార్ కె సి జి ఎఫ్ శ్రేయోభిలాషి వాసవి విధాత గ్రంధి సతీష్ మాట్లాడారు. చందూస్ రీకాన్ ప్రిసీడింగ్ ఆఫీసర్, రీజినల్ చైర్మన్ చంద్రగుప్త రీజినల్ సెక్రటరీ ప్రసన్న లక్ష్మి ,ఈ కార్యక్రమం ఇంత చక్కగా జరగడానికి సహకరించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మోటివేటర్ లీడర్ బోడ సాయి సూర్య ప్రకాష్, ప్రాజెక్ట్ అడ్వైజర్ రాజేష్ శిరీష, ప్రాజెక్ట్ చైర్మన్ రమేష్ శ్రీదేవి, లీలా నాగలక్ష్మి, దుర్గా గోపి, లక్ష్మీ భైరవ స్వామి, సుజాత నరసింహారావు రీకాన్ విజయోత్సవంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఈసంవత్సరం జిల్లా గవర్నర్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ కెవిపిఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఔట్ స్టాండింగ్ ప్రెసిడెంట్ అవార్డు గెలుచుకున్న రాజమహేంద్రవరం వాసవి క్లబ్ ప్రెసిడెంట్ రాయపూడి నాగసాయి లక్ష్మీ, అవుట్ స్టాండింగ్ సెక్రటరీ అవార్డు గెలుచుకున్న వాసవి క్లబ్ కెసిజిఎఫ్ రాక్ కపుల్స్ సెక్రటరీ సంక సంతోషి,అవుట్ స్టాండింగ్ ట్రెజరర్ అవార్డు గెలుచుకున్న మల్లయ్య పేట ట్రెజరర్ చెక్క ఆదినారాయణ,గారా సూర్యనారాయణ ఎంతో కృషిచేసి సమాజానికి పనికొచ్చే ఎన్నో సేవా కార్యక్రమాలునిర్వహించడంలో కీలక పాత్ర పోషించారని అభినందించారు.

## తమకు భరోసా ఇస్తే, గతం కన్నా ఎక్కువ శ్రమించి పనిచేస్తాం

- ఉద్యోగ భద్రత కల్పించాలి
- రోడ్డున పడకుండా కాపాడాలి
- బేవరేజెస్ కార్పొరేషన్ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వినతి

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఇన్నాళ్లూ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి అవుట్ సోర్సింగ్ లో సేవలందించిన తమకు ఉద్యోగ భద్రత కల్పించా లని ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పొరేషన్ కాంటాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ సేల్స్ మెన్స్ అండ్ సూ పర్వైజర్ల జిల్లా యూనియన్ కోరింది. ఈమేరకు యూనియన్ ప్రతినిధులు వై రాజసూర్య, శ్రీనివాస్, పృథ్వి, జివిఎస్ ఎన్ మూర్తి, పి రాము, బివి శ్రీరామ్, కె నారాయణరావు, ఏ కుమార్, జి సాయి బి భవాని శంకర్, ఎస్ మహాదేవ్, పి సుభాష్ తదితరులు స్థానిక బేవరేజెస్ డిపో ఎదుట ఛలో డిపో పేరిట ఆందోళన నిర్వహించారు. తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిపో మేనేజర్ కి అందజేసారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రతినిధి రాజసూర్య మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 3600 ప్రభుత్వ మద్యం షాపులను ఏర్పాటుచేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఔట్ సోర్సింగ్ ప్రాతి పదికన పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వ అది కారికంగా నోటిఫికేషన్ ఇచ్చిందని, దీంతో 13వేలమందిని ఔట్ సోర్సింగ్ ,కాంట్రాక్ట్ విధానంలో తీసుకున్నారని తెలిపారు. ఇంటర్, డిగ్రీ చదివిన తమను కాకినాడలో కలెక్టరేట్ లో ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేసారని ఆయన తెలిపారు. గడిచిన ఐదేళ్లపాటు తాము పనిచేశామని, ముఖ్యంగా 2020-2021 సంవ త్సరంలో కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలో కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకుని, తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా



కష్టపడిపని చేశామని రాజసూర్య గుర్తుచేశారు. తమ కుటుంబాల్లో వ్యక్తులు ,తమ యూ నియన్ సభ్యులు కూడా ప్రాణాలు కోల్పోయినప్పటికీ తాము విధులు మనలేదని తెలిపారు. అయితే నూతన మద్యం పాలసీ ప్రకారం ప్రయివేటు పరం చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంతో తమ భవిష్యత్తు ఏమిటని గడిచిన మూడున్నర నెలల నుంచి తమ గోడు విని పించు కుంటూ మంత్రి మొదలుకుని అందరి అది కారులకు విన్నవించామని రాజసూర్య తెలిపారు. ఈ ఐదేళ్లు పనిచేయడం వలన ఎలాంటి ఉద్యోగాలవైపు వెళ్లలేదని, ఇప్పుడు వయస్సు కూడా 35ఏళ్ళు దాటిపోయిందని ఇలాంటి సమయంలో తమ జీవనం ఎలాగని ఆయన ప్రశించారు. ఈ నెల 7వ ప్రకటించిన బందు పిలుపు ఇచ్చినప్పటికీ విజయవాడ వరదల కారణంగా,రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు దెబ్బ తీయకూడదు అనే ఉద్దేశంతో తాత్కలికంగా వాయిదా వేశామని తెలిపారు. అయితే తమ గురించి ఎలాంటి ప్రకటన చేయకపోవడం, ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం బాధగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ గోడు పట్టించుకుని తమకు తగిన న్యాయం చేసి ఉద్యోగ భద్రత కల్పించి, తమను ఆదుకోవాలని కోరారు. సూపర్ వైజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రావాలని మన స్ఫూర్తిగా కోరుకున్నామని, కూటమి వస్తే తమ ఉద్యోగాలు ఉంటాయన్న ఉద్దేశ్యంతో మా కుటుంబాలలో అందరం కూటమికి ఓటు వేశామని అన్నారు. నాణ్యమైన మద్యం, తక్కువ ధరకే ఇస్తామని అన్నారే గానీ ప్రయివేటు పరం చేస్తామని ఎన్నికల్లో చెప్పలేదని గుర్తుచేశారు. మమ్మలిని కాపాడే శక్తి పవన్ కళ్యాణ్ కి మాత్రమే ఉందని ఆయన పేర్కొంటూ తమకు న్యాయం చేయాలనీ కోరారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ఈ ముగ్గురూ మాత్రమే తమను కాపాడగలరన్న విశ్వాసంతో ఉన్నామని అన్నారు. సూపర్ వైజర్ పృథ్వి మాట్లాడుతూ ప్రభుత్వ అధీనంలో ఉన్న కార్యాలయాల్లో ఉద్యోగాలలో తమ విద్యార్హత బట్టి నియామకం జరపాలని కోరారు. ప్రభుత్వానికి తాము వ్యతిరేకం కాదన్నారు.

ఈరోజుతో తమ పాత విధానం రద్దు అవుతోందని, అందుకే ఛలో డిపో పేరిట ఆందోళన చేసి, తమ బాధలు వెల్లడించామని తెలిపారు. తమకు ఎటువంటి హామీ ఎల్కపోతే మంగళవారం నుంచి విధుల్లోకి రాబోమని ఆయన తెలిపారు. తమకు ఒక భరోసా ఇస్తే, గతం కన్నా ఎక్కువ శ్రమించి పనిచేస్తామని ఆయన ప్రకటించారు. తాము రోడ్డున పడకుండా తగిన న్యాయం చేయాలని కోరారు.



## కారుపై డాక్టర్ సింబల్ లోగోతో అక్రమ మద్యం తరలింపు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కృ ష్ణారావు ఆదేశాల మేరకు పి.గన్నవరం సీఐ భీమరాజు ఆద్వర్యంలో అయినవిల్లి మండలం మడుపల్లి వద్ద అక్రమ మద్యం పట్టుకున్న పోలీసులు.. యానాం నుండి కారులో కృష్ణ జిల్లా హనుమాన్ జంక్షన్ కు తరలిస్తుండగా వాహనాల తనిఖీ లో భాగంగా మార్గం మధ్యలో పట్టు కున్న పోలీసులు.. హనుమాన్ జంక్షన్ కు చెందిన నలుగురు నిందుతులు అరెస్టు.

వీరి వద్ద నుండి రూ.52 వేలు విలువచేసే 192 మద్యం బాటిల్స్ ఒక స్విఫ్ట్ డిజైర్ కారును స్వాధీనం చేసుకున్న పోలీసులు.. మీడియా సమావేశంలో పి.గన్నవరం సి.ఐ భీమరాజు, అయినవిల్లి ఇంచార్జ్ ఎస్ఐ చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా



**సీతానగరంవిశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం ఇను గంటీవారి పేట గ్రామంలో షేక్ ఖాజా మొహిద్దిన్ ఆహ్వానం మేరకు వారి కుమార్తె వివాహ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు మరియు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmanagaraveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099956647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com